ఆంధ్ర పత్రిక చందా వివరం

	ఏజెంటుద్వారా రు. న పై.	పోస్టుద్వారా రు. న పై.
సాధారణ దినములలో ప్రతిప్రతిక	0-08	—
ఆదివారపు ప్రతిక	0-13	—
ఒక వెల	2-65	2-75
3 వెలలు (ముందుగా చెల్లించిన వారికి)	7-75	8-00
6 వెలలు ,, ,,	15-50	16-00
ఒక సంవత్సరం ,, ,,	31-00	32-00

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 203

బుధవారం 28-10-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
బసంత కుసుమాకర రస
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్. కలకత్తా - 1.

నిత్యావసరవస్తువుల ఉత్పత్తికి ప్రభుత్వరంగంలో కృషి: ప్రధాని శాస్త్రి హితవు

వస్త్ర, సిమెంటు, చక్కెర, ఔషధాల ఫ్యాక్టరీల స్థాపన జరగాలని విజ్ఞప్తి

జాతీయ అభివృద్ధి మండలి సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 :

సామాన్యప్రజ ఇబ్బందులను నివారించడం నిమిత్తం ప్రభుత్వస్వామికరంగంలో ప్రధానావసర వస్తువుల పరిశ్రమలను నెలకొల్పదగునని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు సూచించారు.

జాతీయఅభివృద్ధిమండలి సమావేశాన్ని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభిస్తూ ప్రభుత్వం టెక్స్‌టైల్ మిల్లును, చక్కెర ఫ్యాక్టరీలను, సిమెంటు, ఔషధోత్పత్తి కర్మాగారాలను నెలకొల్పాలని, అవి ఉత్పత్తి సాగించినప్పుడే ప్రజలు కొంతకాలంగా పడుతున్న యిబ్బందులు తొలగిపోతవని చెప్పారు.

ఈ రకం పరిశ్రమలు మంచి లాభాలు యివ్వడమే కాక చాలామందికి ఉద్యోగాలు, పనులు కల్పిస్తవన్నారు.

ప్రణాళికా సంఘానికి సర్వకాలమూ సహాయపడగల జాతీయ ప్రణాళికా మండలి, (నేషనల్ ప్లానింగ్ కౌన్సిల్) ఏర్పాటు చేయాలనికూడా తాను ఉద్దేశిస్తున్నట్లు శ్రీశాస్త్రి తెలియజేశారు.

శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, ఆర్థిక వేత్తలు, ఇతర ప్రవీణులు వుండగల ఆ మండలి నియమించడంవల్ల చాలా ప్రయోజనం వున్నదన్నారు.

ఇంకో సలహా సంఘాన్ని కాని, ఎప్పుడో ఒక ప్పుడు ఒకటి రెండు రోజులు సమావేశమయ్యే సంఘమునుకాని నియమించడం తన ఉద్దేశంకాదని, ప్రణాళిక అమలుకు ఉద్యుక్తులనుచేసే పథకం ఏర్పాటుచెయ్యడం తన లక్ష్యమైవున్నదని ప్రధాని నిశదంచేశారు. దీనిని జాతీయప్రణాళికా మండలిగా పిలువవలెనని యెంచినామన్నారు. ఇందులో 15 మొదలు 20 మంది సభ్యులు వుండగలరన్నారు. ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు ఈ మండలికి అధ్యక్షుడుగా వ్యవహరిస్తారన్నారు,

జాతీయ అభివృద్ధిమండలి సమావేశం రెండురోజులపాటు జరుగుతుంది.

చతుర్థ ప్రణాళిక గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావించి సమీప భవిష్యత్తులో ఉపింపదని యిబ్బందులు ఏర్పడినా సామాన్యమానవుని జీవనస్థితిగతులు బాగుపడడానికై జరిగేకృషి మందగించకుండా, పూర్వపుగతిలోనే సాగేందుకు యత్నించాలన్నారు.

పన్నులద్వారా రాబడి హెచ్చింపు: టి.టి.కె.సూచన

చతుర్థ ప్రణాళికకు 2500 కోట్ల మొదలు 3000 కోట్లవరకు నిధులు సమీకరించే కార్యక్రమంలో భాగంగా పన్నువ్యవస్థలో మార్పులు చెయ్యవలసిందని రాష్ట్రాలు నేడు అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కోరారు.

జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో అయన మాట్లాడుతూ పన్నులవ్యవస్థను సహేతుకంగా పునర్నిర్మించాలన్నారు. అమ్మకం పన్ను వంటివాటి ఎగవేతలను అరికట్టాలని, వ్యవసాయదాయాల వృద్ధివల్ల తగు ప్రయోజనాలు కలిగేటట్లు చూడాలని అన్నారు.

కొన్ని సందర్భాలలో తక్కువపన్ను, పన్నుల చెల్లింపు ఎగవేతను నివారిస్తుందన్నారు.

కుటుంబ వివరాల సేకరణ పూర్తి

మొదట్లో 3 లేక 4 లీటర్లు

మద్రాస్, అక్టో 27: బియ్యం సరఫరాకోసే నిమిత్తము మద్రాస్‌లో ప్రారంభించిన కుటుంబ వివరాల సేకరణ 29వ తేదీకి పూర్తి అగలదని తెలుస్తున్నది'

మొదటి రెండు వారాలు 3 లేక 4 లీటర్లు చొప్పున ఖ్వగలరని భరిలిలా యునిట్లలేఖన ఇస్తారని ఆహారశాఖ ప్రతినిధి ద్వారా తెలుస్తోంది. పెద్దవారికి 10 నుంచి 12 ఔన్సుల లేఖను ఇస్తారు.

ప్రత్యేక ఆదనరాలకు సరఫరాచేసే నిమిత్తము ఒకటల్లా రివిన్యూ ఉద్యోగి ఉత్తరమద్రాస్‌కు ఒకరు, దక్షిణమద్రాస్‌కు ఒకరు ఇద్దరు రివిన్యూఉద్యోగులు వుంటారు.

టి. యు. సి. ఎస్. ద్వారా అమ్మకాలను బట్టి నగరానికి మొత్తము నెలకు 30 వేల బస్తాలు కావలిస్తుంటుందని తేలతోంది. ఒక వెంకు సరిపడిన సరుకునైనా విల్వవేయాలని ప్రభుత్వము యత్నిస్తోంది.

శ్రీలంక భారతీయుల సమస్యకు పరిష్కారం సాధ్యం

శ్రీమతి సిరిమావో ఆశాభావం : సంబంధాలు బలపడగలవని హుమయూన్ కబీర్ విశ్వాసం

న్యూఢిల్లీ, అక్టోబరు 26 :

"శ్రీలంక భారతీయ సంతతి సమస్యకు తుది పరిష్కారం సాధించి ఎల్లుండి మా దేశానికి మేము తిరిగి వెళ్ళగలమని ఆశిస్తున్నాం" అని శ్రీలంక ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో నేడిక్కడ చెప్పారు.

భారత-శ్రీలంక మైత్రీ సంఘ సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం తాము ఇక్కడికివచ్చిన పని సంతృప్తికరంగా పూర్తయితే అది ఉభయదేశాల మధ్య తరబ్దాలుగా వుంటూ వచ్చిన స్నేహం నిజమయినదిగా ప్రపంచానికి సష్టమవుతుందని అన్నారు. భారత ప్రధానికూడా తమవలెనే సమస్యా పరిష్కారంపట్ల ఆతురతతో వున్నారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

శ్రీమతి సిరిమావో శ్రీ ఫెలిక్స్ బండారునాయకే శ్రీ డి. బి. ఇలింగరత్నలకు ఈ సంఘం స్వాగత మిచ్చింది. కేంద్ర మంత్రి శ్రీ హుమయూన్‌కబీర్ అధ్యక్షత వహించారు. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, పరిశ్రమల-సరఫరాల మంత్రి శ్రీ దాసప్ప పాల్గొన్నారు శ్రీమతి సిరిమావో ఇంకా ఇలా ప్రసంగించారు

"నాకుముందు వుండిన ప్రధాన మంత్రులు కూడా ఈ సమస్యా పరిష్కారంకోసం ప్రయత్నించి విఫలులైనారు. గత 25 ఏండ్లుగా ఈ వ్యవహారం మా ప్రజలకు బాధకరంగా వుంటున్నది. దీని ప్రభావం వారిపై ఆర్థికంగా పడుతున్నది. ఇకత్రా కూడా కనిపిస్తూనే వున్నది. అందుకే ఏదో చిరపరిష్కారం కుదుర్చుకుంటే ఉభయదేశాలమధ్య సాంస్కృతిక, తదితర రంగాలలోకూడా స్నేహం బాగా బలపడుతుంది."

"మీ ప్రభుత్వము, ప్రజలు మాకుఇచ్చిన మనస్వాగతానికి మేము ఎంతో ఆనందిస్తున్నాము."

శ్రీ ఫీలిక్స్ బండారునాయక్ ప్రసంగిస్తూ భారత, శ్రీలంకదేశాల శ్రేయస్సు భవితవ్యం ప్రస్తుత సమస్య పరిష్కారంపై ఆధారపడి వున్నవని చెప్పారు. ఉభయదేశాల స్నేహానికి ఇదొక పరీక్షవంటిదన్నారు. విజయం సాధించగలమన్న ఆశను వ్యక్తంచేశారు. శ్రీ ఇలింగరత్న మాట్లాడుతూ కొన్ని ప్రతినిధివర్గాల రాకపోకల ఫలితంగా స్పష్టించబడిన విభేదాలను ఇటీవల పరిష్కరించడం జరిగిందని చెప్పారు. సామ్రాజ్యవాదుల పాలన ఫలితంగా ఉత్పన్నమయిన సమస్యలను నూతనస్వతంత్రదేశాలు పరిష్కరించుకోవాల్సి వున్నదన్నారు. శాంతియుత సహజీవన సూత్రాలను ఉభయదేశాలు వెనుకటివలెనే పాటిస్తూవుండాలని సూచించారు. ఇచ్చిపుచ్చుకోవడంద్వారా ప్రస్తుతసమస్యకు పరిష్కారం కుదరాలన్నారు.

శ్రీ హుమయూన్‌కబీర్ మాట్లాడుతూ శ్రీలంక నాయకుల ప్రసంగాలు ఆశాజనకంగా ఉన్నాయని, ఉభయదేశాల సంబంధాలు మరింత బలపడగలవని తోస్తోందని చెప్పారు.

అణుశక్తి రంగంలో చైనా సామర్థ్యం

ఎక్కువేనని అమెరికా నిపుణుల కొత్త మదింపు

న్యూయార్క్, అక్టోబరు 27 : అణుశక్తి రంగంలో చైనా సామర్థ్యం, దానివల్ల ఆసియాకు వుండే ఆపాయం ఎక్కువేనని అమెరికన్ శాస్త్రజ్ఞులు, సైనికప్రవీణులు ఇప్పుడు అంటున్నారు.

చైనా ప్రేల్చిన అణుపరికరం నిర్మాణంలో తేలికగా దొరికే ప్లుటోనియంకాక శక్తివంతమైన యురేనియం వినియోగింపబడడము, ఆ పరికరాన్ని ప్రేల్చిన పద్ధతికూడా ఈరంగంలో చైనా సామర్థ్యాన్ని ప్రస్ఫుటం చేస్తున్నవని ప్రవీణులు అంటున్నారు.

చైనా అది సాధించినందువల్ల ఆసియాలో కొంతకాలంపాటు ఉద్రేకాలూ, అపాయమూ అంతకంతకు అధికం కావచ్చునని ప్రవీణులు తలుస్తున్నట్లు 'న్యూయార్క్ టైమ్స్' సైనికవిలేఖరి వ్రాశారు.

వాషింగ్టన్‌లోని ఒక అణుశాస్త్రజ్ఞుడు రాల్ఫ్‌లాప్, హిరోషిమాపై అమెరికా వేసినటువంటి ఆటంబాంబును చైనా నెలకొకటి చొప్పున తయారు చేయగలదన్నారు.

భీతాహం చెంద వలసిన పనిలేదు

చైనా ఆటంబాంబును తయారుచేసి ప్రయోగించినందువల్ల భీతాహంచెంది భారతదేశంకూడా ఆ బాంబులను తయారుచేయటానికి పూనుకోవలసిన అవసరంలేదని రక్షణ మంత్రి చవాన్ సంగారెడ్డిలో అన్నారు.

భారతదేశం అణ్వాయుధ నిర్మాణపుపోటీలో దిగనందువల్లనే దానికి చాలదేశాల స్నేహం లభిస్తోందనేది గ్రహించాలన్నారు.

చైనా ఆటంబాంబును ప్రయోగించినట్లు వెల్లడిచేస్తూనే, అణ్వాయుధాలుగల అయిదు దేశాలూ సమావేశంఅయి వాటి నిర్మూలనాన్ని గురించి ఆలోచించాలని ప్రకటించింది. కాని అసియరుమైన చైనా అధికారులుగాని, పత్రికలుగాని మళ్ళీ పట్టించుకోవేలేదు. అనలు ఆసమావేశ ప్రతిపాదనను చైనా తన ప్రజలకు తెలియజేయనేలేదు.

సూడాన్ మంత్రి సైనిక మండలుల బర్తరఫ్

అధ్యక్షుడు అబ్బాద్ చర్య

ఖార్టూమ్, అక్టోబర్ 27 : సూడాన్ అధ్యక్షుడు అబ్బాద్ సాయుధబలగాల ప్రధానమండలినీ, మంత్రివర్గాన్నీ రద్దుచేయ నిశ్చయించినట్లు రాత్రి ప్రకటించారు. ప్రజలుకోరే పరిపాలనను ఏర్పరచేందుకే ఈ పని చేస్తున్నామన్నారు. ఈ లోగా తామే సర్వాధికారం వహించారు.

ఈ ప్రకటనగురించి తెలియటంతోటే కొన్నివేల ప్రజలు కర్ఫ్యూ ఉత్తరువును కూడా పాటించక అబ్బాద్ జిందాబాద్, అని నినాదాలుచేస్తూ అధ్యక్షభవనం వద్దకు వెళ్ళారు.

సభ జరుపుకోవే హక్కును గురించి అధ్యక్షుడు అబ్బాద్ ప్రకటించిన ప్రకటనలో ఇలా వుంది :

ప్రాయభేదాలవల్ల గత గురువారం రాత్రి ఖార్టూమ్‌లో విద్యార్థులకూ పోలీసులకూ జరిగిన సంఘర్షణతో ప్రభుత్వ ప్రతికూల ప్రదర్శనలు ప్రారంభమైనాయి. మొత్తం 8 మంది హతులైనారు. రాత్రి ఈ ప్రకటన దానికిముందు సాయుధదళాల ప్రధానమండలి పదిగంటలసేపు చర్చలు సాగించింది.

జనరల్ అబ్బాద్ 1958 నవంబరు 17-న రక్తపాత రహితంగా అధికారాన్ని కైవసం చేసుకొన్నది లగాయతు సాయుధ బలగాల ప్రధాన మండలే, మంత్రివర్గం రెండింటిద్వారా ఏలుబడి సాగిస్తున్నారు.

అధ్యక్షుడు అబ్బాద్ ఈ విధంగా ప్రకటించారు. ప్రజలుకోరే ప్రభుత్వం ఏర్పడేందుకు శీఘ్ర చర్యలు తీసుకొన్నాను. సర్వసమ్మతమైన రాజ్యాంగాన్నికూడా తయారు చేయిస్తాను. ఇంతవరకూ జరిగిన కొట్లాటలు విధ్వంసంచాలు. ప్రజల భావాలను వెల్లడించేందుకు ఇక ఆ చర్యలు మానవలసిందిగా కోరుతున్నాను.



స్వంతంగా స్వాతంత్ర్యం ప్రకటిస్తే తీవ్రపరిణామాలు

దక్షిణరొడీషియాకు బ్రిటన్ హెచ్చరిక : రాజద్రోహంతో సమమట

లండను, అక్టోబరు 27 :

దక్షిణ రొడీషియా గనుక తనకుతానై స్వంతంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించే పక్షంలో, తీవ్రఫలితాలకు గురికావలసి వుంటుందని బ్రిటన్ నేడు ఒక హెచ్చరిక చేసింది.

బ్రిటిష్ పార్లమెంటు శాసనం చేస్తేనే దక్షిణ రొడీషియ స్వతంత్రరాజ్యం అవుతుంది. అది ఒక్కటే మార్గంఅనికూడా ఈ ప్రకటనలో విశదం చేయబడింది.

అట్లుగాక స్వంతంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తే, అది తిరుగుబాటు కాగలదని, ఎదురుతిరగడం కాగలదని ఈ ప్రకటన స్పష్టంచేసింది.

అటువంటి పనిచేయడం రాజద్రోహంక్రింద జమ అవుతుంది అన్నది.

ఈ ప్రకటన నేడు ప్రధానమంత్రి శ్రీ విల్సన్ అధికార నివాసగృహం (10, డౌనింగ్ వీధి) నుంచి వెలువడింది. దక్షిణ రొడీషియా స్వంతంగా తానై స్వాతంత్ర్యాన్ని ప్రకటించనమ్మవున్న ఈ వార్తలు సమరంగా ప్రపంచంలోకి వస్తున్నందువల్ల బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రకటన చేయవలసి వచ్చిందని, ఈ పని చేస్తే ఎటువంటి తీవ్రపరిస్థితి, తీవ్ర ఫలితాలను దక్షిణ రొడీషియా ఎదుర్కొనవలసి వస్తుందో స్పష్టం చేయవలసి వచ్చిందని ఇందులో బ్రిటిష్ప్రభుత్వం స్పష్టంచేసింది.

ఈ ప్రకటనలో ఇంకా ఇట్లావుంది : అట్లా స్వాతంత్ర్యాన్ని ప్రకటించడంవల్ల వచ్చే తీవ్ర పరిణామాలను విశదంచేసి చెప్పడంవల్ల దక్షిణరొడీషియా ప్రభుత్వము. ప్రజలుగూడా అటువంటిపనికి పూనుకోరనే బ్రిటన్ విశ్వసిస్తున్నది."

ఈ ప్రకటనకు పీఠికలో ప్రధాని శ్రీ విల్సన్ (బ్రిటన్, దక్షిణ రొడీషియాల సంబంధాలను గూర్చి పెద్ద ఆందోళనను వ్యక్తంచేశారు.

"ఋణవిముక్తి"

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 : భారత్ నుంచి 2300 ఏండ్లనాడు తీసుకున్న ఋణాన్ని శ్రీలంక నిన్ననే వడ్డీతోసహా చెల్లించివేసింది. దీనికి సంబంధించిన కథను శ్రీ హుమయూన్‌కబీరు నేడు ఒక సభలో ఇలా చెప్పారు.

"అశోకుని కాలంలో రాజకుటుంబానికి చెందిన రాకుమారి బుద్ధగయనుంచి ఒక బోధిమొక్కను శ్రీలంకకు తీసుకువెళ్లింది. కాని ఇన్నాళ్లకు అనగా నిన్ననే శ్రీలంక ప్రజలమధ్య మెలగే రాజవంశీకురాలు మహాబోధిమొక్క నొకదానిని తెచ్చి ఇక్కడి బుద్ధజయంతి పార్కులో నాటింది. ఈ విధంగా 2300 ఏండ్లనాటి ఋణాన్ని వడ్డీతోసహా శ్రీలంక చెల్లించివేసింది. ఇది మీరు వచ్చినదానికి విజయసూచకం."

"గౌతమబుద్ధుడు మధ్యేమార్గాన్ని సూచించాడు. ఇప్పుడు మర్యాదలోను, స్నేహంలోను మనం పోటీకిదిగి శాశ్వత ప్రాతిపదికపై పరస్పరఅవగాహనకు ప్రయత్నిద్దాం."

భారత జాతీయ విహంగముగా నిర్ణయమయిన "నెమలి" ఇత్తడి బొమ్మను శ్రీమతి సిరిమావోకు ఈసభలో భారత-శ్రీలంక మైత్రిసంఘంవారు బహూకరించారు.

దిగుమతుల పై బ్రిటన్‌లో సర్‌ఛార్జి

కామన్‌వెల్తుకుకూడా మినహాయింపులేదు

లండన్, అక్టోబరు 26 : బ్రిటన్‌లో ఆర్థికపరిస్థితిని గురించిన శ్వేతపత్రం నేడు ప్రకటింపబడింది. ఇందులో ప్రకటించబడిన ప్రతిపాదన ప్రకారం బ్రిటన్ తన ఆర్థికపరిస్థితిని చక్కబరుచుకోడానికి ఆహారపదార్థాలు, పుగాకు, పరిశ్రమలకు పనికివచ్చే ముడి సరుకులమీద వినా తక్కిన అన్ని రకాల దిగుమతులమీద 15 శాతం చొప్పున సర్‌ఛార్జి విధిస్తుంది. ఇందులో కామన్‌వెల్తు రాజ్యాలకుగూడా మినహాయింపు లేదు.

ఆహారపదార్థాలు అనగా అందులో తేయాకు, కాఫీ, మసాలాదినుసులు, కాయు మానెలు మొదలైనవికూడా చేరివున్నాయి.

ఇక ఎగుమతుల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం నన్ను రిబేటు ఇస్తుంది.

ఇతరదేశాలలో వ్యాపారాది సంబంధాలలో తటస్థమయ్యే లావాదేవీలను తట్టుకోడానికి వీలుగా బ్రిటన్ ఈ చర్యలకు దిగుతున్నది. నిటివిగురిఫి ముందుగానే బ్రిటన్ కామన్‌వెల్తు దేశాలకు తెలియజేసింది. వారు సానుభూతి ప్రకటించినట్లు బ్రిటిష్ ఆర్థిక మంత్రి శ్రీ నల్లామన్ తెలియజేశారు.

ఈ చర్యలమూలంగా కామన్‌వెల్తు రాజ్యాలు అనుభవిస్తున్న వ్యాపారసౌకర్యాలకు ఎటువంటి భంగపాటు కల్గదని, అయితే మినహాయింపులలో పేర్కొనబడిన సరుకుల విషయంలో తప్ప, తక్కిన కామన్‌వెల్తు రాజ్యాల సరుకులమీద కూడా ఈ సర్‌ఛార్జి విధించబడుతుందని ఆయన విశదంచేశారు.

మినహాయింపులను అనుసరించి తేయాకు, పుగాకులమీద ఈ సర్‌ఛార్జి విధించబడదు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ నేడు ఒక టెలివిజన్‌గోష్ఠిలో ఇప్పుడు తమ ప్రభుత్వం ప్రకటించిన ఈ చర్యలను గురించి వివరించారు. బ్రిటన్ పోషిస్తూవుండవలసిన అవసరం ప్రపంచంలోని ఇతర రాజ్యాలకు ఏమాత్రం లేదని, బ్రిటన్ తన కాళ్లమీద తాను నిలబడగల్గానిల, అందుకు ఈచర్యలు కొంతవరకు తోడ్పడగలవని చెప్పారు.

"ఈ సంవత్సరం అంతా మనం అప్పుచేసి నన్నకూడువద్దతిలో బ్రతికాము" అన్నారు.

దిగుమతులను తగ్గించుకొని, ఎగుమతులను పెంచుకోవలసిన అవసరం వున్నదని, అందుకు ఈ ప్రతిపాదనలు సహాయకారులు కాగలవని చెప్పారు.

బ్రిటిష్ప్రభుత్వం ప్రకటించిన చర్యలను అమెరికా మెచ్చుకొంటున్నది. ఈ చర్యలవలన ఆస్ట్రేలియా వ్యాపారంపై ఎటువంటి ప్రభావంకల్గేదీ ఆదేశం పరిశీలించడానికి వెంకలించుకొన్నది.

ఆరబ్ రిపబ్లిక్‌లో దిగుమతి వ్యాపారం

కైరో, అక్టో 26: ఆరబ్ రిపబ్లిక్‌లో ప్రైవేటు వ్యాపారులకు ఇచ్చివున్న దిగుమతి లైసెన్సులన్ని రద్దుచేయబడినాయి. ప్రభుత్వమే దిగుమతి వ్యాపారాన్ని పూర్తిగా తన పరం చేసుకోడానికి నిశ్చయించుకున్నది.

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 27 : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశము అక్టోబరు 31 ఉదయం 10 గంటలకు సచివాలయంలో జరుగుతుంది.

మీకెంతో ప్రియమైన పనామాను సంబంధించిన సంగతులు

1 హాయినిగొలిపే పొగనిచ్చుటకు ఏరి కోరి కలిపిన వర్జీనియా పొగాకుల మిశ్రమమే మీ పనామా !

2 ఆ తరగతి బ్రాండ్‌ల అమ్మకంలో అగ్రస్థానం అందుకొని భారత దేశమందంతటా ప్రజాదరణతో పేరుపొందినది మీ పనామా.

3 దేశములో ఎక్కువగా చాల భాగములందు వాడబడేది మీ పనామా.

4 ఈనాడు ప్రాముఖ్యతను వచ్చిన 20 సిగరెట్లుండే ప్యాకెట్లను ఎన్నో ఏండ్లక్రితమే అమలులోనికి తెచ్చిన మొట్టమొదటి బ్రాండ్ మీ పనామా.

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
(ET. (P) 635 A TL Greens' Advtg.



బెంగాల్
లాంపు ఎక్కువ కాంతివంతమైనది
ఎక్కువ కాలం మన్నుతుంది
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు :
జి. ఎ. పరశురాం అండ్ కంపెనీ,
లింక్ రోడ్డు, హైదరాబాద్ (ఆం. ప్ర.)
తూర్పు మరియు పశ్చిమ గోదావరి, కృష్ణా & గుంటూరుజిల్లాలకు చీఫ్ స్టాకిస్టులు :
మెసర్స్. స్టాండర్డు ఎలెక్ట్రికల్ కో, పార్కురోడ్డు, విజయవాడ.

—CHARI

ఏజెంట్లు కావలెను

మా వెనిస్ వాచీలు, టైంపీసులు వగైరాలకు గడియారమునకు రు.20/-కమిషన్ పద్ధతిపై ఆర్డర్లు పొందుటకు, ఏజెంట్లు కావలెను. ఉచిత కేటలాగునకు, కమిషన్ నిబంధనలకు వ్రాయండి.

Venice Watch Service, Post Box No. 3623, Girgaon, Bombay-4.

ఆల్ ఇండియా రేడియో కావలెను

(i) అసిస్టెంటు ప్రొడ్యూసరు (సంప్రదాయ సంగీతము—కర్నాటక) మద్రాసులోను (ii) అసిస్టెంటు ప్రొడ్యూసరు (లలిత సంగీతము – కర్నాటక) తిరుచ్చిలోను మరియు (iii) అసిస్టెంటు ప్రొడ్యూసరు (జానపద మరియు భక్తిగీతములు—కర్నాటక) మద్రాసులోను,కావలెను.అర్హతలు (i)పదానికి: అభ్యర్థి గ్రాడ్యుయేటుగ వున్నయెడల మంచిది. కొన్ని యితర విషయములలో మంచి అర్హతలు కలవారికి అతను/ఆమె ఇంటర్మీడియెట్‌వరకు చదివి యుండి ఇంగ్లీషులో ఉత్తరప్రత్యుత్తరములు, రోజువారీ పనిని నిర్వహించుటలో సామర్థ్యము కలిగియున్నయెడల ప్రాముఖ్యము ఇవ్వబడును. సంగీతములో పట్టభద్రులైనవారికిని సంగీతోపాధ్యాయులుగా లేక కళాకారుడుగ లేక దర్శకుడుగ వున్నవారికి ప్రాముఖ్యము ఇవ్వబడును. (ii)వ దానికి: అసిస్టెంటు ప్రొడ్యూసర్లకు యువ్వబడిన అర్హతలతోపాటు అభ్యర్థులుసంగీతమునందు మరియు తమిళప్రాంత మందలి జానపద సంగీతములో పరిచయముకలిగి కనీసము 3 సంవత్సరముల ప్రత్యక్షానుభవము కలిగియుండవలయును. తమిళభాషలో మంచి ప్రవేశముకూడ కలిగియుండవలయును. (iii)వ దానికి: సాధారణమైన ఉన్నతవిద్య, కర్నాటక సాంప్రదాయక సంగీతములో ముఖ్యముగ తమిళమునకు చెందిన భారతీయ జానపద మరియు భక్తిగీతములో మంచి ఆసక్తి మరియు పరిజ్ఞానము కలిగియుండవలయును. వేదికలపైనను, రేడియో మరియు సినిమాలలో సాముదాయక మరియు భక్తిగీతములు నిర్వహించు అనుభవము, తమిళ భాషా పరిచయముకూడ అవసరము. వయసు: 1-10-64నాటికి 25-45 సంవత్సరములమధ్య. ప్రత్యేక సందర్భములలో పైచ్చు వయోపరిమితి సడలింపబడును. నెలజీతం రు.300/-నుండి600/-గల జీతస్కేలులో నెలకు రు. 300/- ఉద్యోగము స్టాఫ్ ఆర్టిస్టుగ ప్రతిసంవత్సరము న్యూ చేయబడును 1 నుండి 3 సంవత్సరముల కాంట్రాక్టుతోను,టర్మినేటుచేయుటకు ఇరువైపుల 3 నెలల నోటీసు యిచ్చునట్లును వుండును. మరియు 6 నెలల ప్రొబేషను కాలమునందు ఆలిండియా రేడియో వారిచే ఎట్టి కారణములు చూపకయే,ఎట్టినోటీసు యివ్వకనే కాంట్రాక్టు టర్మినేటుచేయుటకు అధికారంకలిగి నటువంటి షరతులపై నాధారపడియుండును. మద్రాసులోకాని లేక తెలుపబడిన మరి యే ప్రదేశమువకుకాని అభ్యర్థులు స్వంతఖర్చుపై ఇంటర్వ్యూలకు హాజరుకావలయును. ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూయుండి అర్హులైన అభ్యర్థులు పై ఉద్యోగములకు ఎన్నికైనపక్షమున అతను/ఆమె వారి ప్రస్తుత ఉద్యోగములను తిరిగి పొందుటకు అవకాశము వుండదు కనుక వారు ఆల్ ఇండియా రేడియోలో చేరుటకు ముందుగా ప్రస్తుత వుద్యోగమునకు రాజీనామా యివ్వవలయును.

దరఖాస్తులో తమ విద్య/సంగీత అర్హతలు, అనుభవము, వయసు (పుట్టినతేది) ప్రస్తుత ఉద్యోగము, జీతము, రేడియో ప్రసార అనుభవము వగైరా పూర్తి వివరములతో స్టేషన్ డైరెక్టర్, ఆల్ ఇండియా రేడియో, మద్రాసు వారికి 17 నవంబర్ 1964 తేదీలోగా చేరునట్లు పంపవలయును.

DA-24(122)/64

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ క్రింది సామగ్రి సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు 16-11-64 తేదీ మధ్యాహ్నము 3 గంటలవరకు అందుకొనబడును. టెండర్లు అదేదినము మధ్యాహ్నము 3-30 గంటలకు అప్పట్లో హాజరు కాదలచియున్న టెండర్లు యెదుట లేక వారి అధికారం పొందిన ప్రతినిధుల యెదుట తెరువబడును.

1. ఎలక్ట్రిక్ మోటారు (డివర్ టిల్టింగ్ టైప్ కాంక్రీటు మిక్సర్ (9/6 ఘ. అ) పోర్టబుల్, 4 ఉక్కుచక్రములపై మౌంట్ చేయబడిన 5 హెచ్. పి. ఎలక్ట్రిక్ మోటారు } 4 నెంబర్లు
2. విద్యుచ్ఛక్తిచే నడుపబడు సర్‌ఫేస్ వైబ్రేటర్లు 200/220 వోల్టు 50 సైకిల్స్ పింగిల్ ఫేస్ ఎ.పి. నప్పయిపై పనిచేయుటకు అనువుగ వుండవలెను. } 12 నెంబర్లు
3. 400/440 వోల్టు, 3 ఫేస్, 50 సైకిల్స్ ఎ. పి. నప్పయి పై ఎక్స్‌టెన్షన్‌తో పనిచేయుటకు సైజు నెం. 4 నుండి 16 ఎస్. డబ్ల్యు. జి. ఉపయోగమునకై వెల్డింగ్ సెట్లు—పూర్తి యూనిట్లు } 4 నెంబర్లు
4. పోర్టబుల్ వ్యూజ్ యూనిట్లు 200 ఆంపియర్లు 500పిట్లు 1,200నెంబర్లు
5. 'బి' టైపు డిస్ట్రిబ్యూషన్ బాక్సులు ... 1,200 ,,
6. 3'-6'' 'ఏ' క్రాస్ ఆర్మ్స్ ... 3,500 ,,
7. ఎం. ఎస్. స్టేపుల్స్ (పూర్తిగ) ... 4 000 ,,
8. ఎం. ఎస్. రౌండ్స్ (అన్‌టెన్డ్) ¾'' లేక 20 మిమీ వ్యాసము 65 ఎం. టి.
9. ఎం. ఎస్. రౌండ్స్ అన్‌టెన్డ్)5/8''లేక 16 మిమీ వ్యాసము 60 ఎం. టి.
10. ఎం. ఎస్. రౌండ్స్(అన్‌టెన్డ్) ½'' లేక 12 మిమీ వ్యాసము 60 ఎం. టి.
11. ఎం. ఎస్. రౌండ్స్(అన్‌టెన్డ్) ¼''లేక 6 మిమీ వ్యాసము 55 ఎం. టి.
12. 11 కె. వి. ఎ. బి స్విచ్చులు 200 ఆంపియర్లు ... 125 నెంబర్లు
13. 11 కె. వి. ఎ. బి. స్విచ్చులు 400 ఆంపియర్లు ... 50 నెంబర్లు
14. అల్యూమినియం పెయింట్ ... 3,000 లిట్టర్లు
15. (ఎ) ఎల్. టి. షెడిల్ ఇన్సులేటర్లు మెటల్ పార్టులతోపాటు 20,000 నెంబర్లు
(బి) ఎల్. టి. పిన్ ఇన్సులేటర్లు పిన్స్‌తోపాటు ... 10,000 ,,
16. అన్‌టెన్డ్ ఆర్. ఎస్. జాయిస్ట్స్ 5''×3''×27'(11 పౌండ్) లేక పెట్రిక్ పద్ధతిలో దానికి సమానమైనది. ... 60 టన్నులు.
17. అన్‌టెన్డ్ ఆర్. ఎస్. జాయిస్ట్స్ 150×80 మిమీ (8-23 మీటరు పొడుగులో) 60 టన్నులు

పైన తెలిసిన పరిమాణములు సుమారైనవి. కానీ మార్పుచేయు అవకాశము గలదు.

పై అయిటములలో ఒక్కొక్కదానికి సంబంధించిన స్పెసిఫికేషనులు మరియు టెండరు ఫారములు సెట్టు ఒకటికి రు. 2-04 (పేల్సు టాక్సుతో) స్వయముగా వెళ్లించి లేక ఎం. డి. చేస్తూ దరఖాస్తు చేసి పొందవచ్చును. మనియార్డరు కూపనుయందు తమకు యే అయిటములకు స్పెసిఫికేషనులు కావలయునో ఆ అయిటము తెలుపవలయును. పై సొమ్ము చీఫ్ అకౌంటెంటు, ఎక్సిపెం డిచర్, ఆపరేషన్ సర్కిల్, అనంతపూరువారికి చెల్లించవలెను.

(తంతి: 'Ravalenger' ఫోన్: 19 అనంతపూరు.)

(సం) ఎఫ్. జె. జస్సావాలా,
సూపరింటెండింగ్ ఇంజనీరు.
ఆపరేషన్ సర్కిల్, అనంతపూరు.

కొన్న సదనకాశము

దీ[illegible] మురావు అని ఇనర వైద్య [illegible] బడినవి—విజయవంతి [illegible] ఉచిత బాగుచేయబడును. [illegible] V.Rao, RMP Srinivas Homeo Clinic, Ananthapur.

ప్రకటన

శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్ట, భువనగిరి తాలూకా, నల్గొండజిల్లాలో ఒక డోలుపండితుడు, తాళయుక్తంగా, ఒక ప్రత్యేకమైన అగ్రిమెంటుపై పనిచేయుటకు లూ క్రిందివారికి తేదీ 20-11-1964 లోపుగా దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులో పేరు, తండ్రిపేరు వయస్సు, పూర్వపు అనుభవములు స్పష్టంగా తెల్పవలయును.

అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలువబడినచో తమ స్వంతఖర్చుపై హాజరుకావలయును.

ఇంటర్వ్యూలో నెగ్గిన అభ్యర్థికి నెల 1కి రు. 100/- (తాతంతోసహా) వేతనము, సామాన్య ఉచిత గృహవసతి కల్పింపబడును.

(వై. బన్యయ్య),
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ప్రకటన

ఆక్సిలరీ నర్సు మిడ్‌వైఫ్ ట్రైనింగ్

గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు అనుమతి, కడపలో 1-1-1965 నుండి ప్రారంభమగు ఆక్సిలరీ నర్సు మిడ్‌వైఫ్ కోర్సు ట్రైనింగ్ నిమిత్తము ఆంధ్రప్రదేశములోని స్త్రీ అభ్యర్థులనుంచి 16-11-1964 వరకు దరఖాస్తులు తీసికొనబడును.

కావలసిన విద్యార్హతలు :

7 క్లాసు గాని, దానికి సమానమైన విద్యార్హతలు గాని ఉండవలెను.

వయస్సు పరిమితి : 17 సంవత్సరములకు ఎక్కువ గాని, 30 సంవత్సరములకు తక్కువ గాని 1-1-65 న కలిగిఉండవలెను.

ట్రైనింగ్‌లో చేరగోరు అభ్యర్థులు ఈ క్రింది వివరములు గల ఫారములో దరఖాస్తు పూర్తిచేసి సూపరింటెండెంటు, గవర్నమెంటు ఆసుపత్రి, కడప అడ్రసుపై పంపవలెను. దరఖాస్తులు 16-11-1964న గాని, అంతకు లోగా గాని తీసికొనబడును. పై తేదీ తర్వాత పంపిన దరఖాస్తులు తీసికొనబడవు.

దరఖాస్తు వివరములు :

1. పూర్తి పేరు
2. వయస్సు, పుట్టిన తేది
3. విద్యార్హతలు ఏభాషలోఉత్తీర్ణులైనది
4. నివాస స్థలము
5. వివాహమైనదా? లేదా? వివాహమైన భర్త వివాహానులైన పేర్కొనవలెను.
6. మీకు ఏవైనా ఉత్తర్వులు పంపవలయుచో అనుకూలమగు పూర్తి అడ్రసు.
7. స్వంత అడ్రసుగల పోస్టల్ కవరు ఇందుకు జతపర్చినారా?

పై ట్రేనింగ కాలపరిమితి 2 సంవత్సరములు. పైకట్టు కాబడిన అభ్యర్థినులకు నెలకి రూ. 50 లు స్టయిఫండు ఇవ్వబడును. పై ట్రైనింగు తెలుగుభాషలో బోధించబడును. తమ స్వంత ఖర్చుమీద అభ్యర్థినులు గవర్నమెంటు ఆసుపత్రి, కడప, సూపరింటెండెంటుగారి ఎదుట ఇంటర్వ్యూకు హాజరు కావలసియుండును. ఇంటర్వ్యూ జరుపు తేదీని ప్రత్యేకముగా తెలియచేయబడును.

డాక్టర్. ఆర్. శివపాల్ కిషన్,
ఎం. బి. ఎఫ్. ఆర్. సి. ఎస్ గ్లాస్కో,
ఎఫ్.ఆర్.సి.ఎస్.ఇ.డి.ఎస్. సూపరింటెండెంటు
గవర్నమెంటు ఆసుపత్రి, కడప.

సింహళాధిపతి శ్రీమతి సిరిమావో బండారనాయకే ఈ 22 వ తేదీన న్యూఢిల్లీకి వచ్చాక శాంతిమార్గానికి నెల్రూ స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ సమాధిమీద పుష్పగుచ్ఛం ఉంచారు.

మద్రాసు వేరుశనగ నూనె మార్కెట్

మద్రాసు, అక్టోబరు 24 : క్రొత్త పంట తాలూకు బటానీలు మార్కెట్‌లోకి పంట తాలూకు బటానీలు మార్కెట్‌లోకి 12 వేల బస్తాలవరకు వచ్చాయని గత వారం మార్కెట్ లెక్కలనుబట్టి తెలుస్తున్నది. సోమవారం 2,500 బస్తాలురాగా మంగళవారం 3 వేల బస్తాలవరకు వచ్చాయి. కొన్ని దక్షిణార్కాడు కేంద్రాలనుంచి వచ్చిన వార్తలనుబట్టి చూడగా అక్కడ కూడా బటానీం రవాణా బాగా సాగినట్లు తెలిసింది. వేసవికాలపు వేరుశనగ పంట క్రమంగా తగ్గిపోవడంతో కురిడీల ధరలు ఈ వారంలో రు. 95—రు. 100 నుంచి రు. 87—88 లకు తగ్గిపోయింది. రాష్ట్రంలోను ఇతర వేరుశనగ రాష్ట్రాలలోను ఈ పంట ఈ ఏడాది బాగా పండగలదని, నవంబరులో మార్కెట్‌కు రాగలదని అంచనా వేసినందున ఇక్కడ ఇతరత్రాను కూడా మార్కెట్లలో ధరలు తగ్గిపోగలన్న దోరణి కనుపించింది.

చమురు మార్కెట్ ఈ వారంలో పడిపోయింది. కొనుగోలుదారులు జాగ్రత్తగా వ్యవహరించారు. అమ్మకందారులు సరుకు విడుదల చేయాలని ప్రయత్నించారు. సోమవారంనుంచి నిన్నటివరకు బొంబాయి 'స్పాట్ ఆయిల్, 10 కి. గ్రా. లకు రు. 2.75 పై. తగ్గింది. ఆదోని రెడీ చమురు క్వింటాల్ రు. 19 పడిపోయింది. బయటి మార్కెట్లలో క్రమంగా పడిపోవడం, వచ్చేవారానికి తక్కువ ధరలు ఉండడం, వేరుశనగ క్రొత్త పంట రాగల సూచనలు కనుపించడంమూలాన ఈ వారంలో చమురు ధరల తగ్గుదలకు కారణమైనవి. వారం మొదట్లో రు. 244 రు. 251 లతో ప్రారంభమయిన ధర సోమ, మంగళ, బుధ వారాలలో రు. 233, రు. 225 లకు దిగిపోయింది. గురువారం సాయంత్రం ధర రు.225, నెలాఖరు బట్వాడాల ధర రు. 223 గా ఉన్నది. వారాంతానికి చమురు రెడీ రు. 207 లకు, నవంబరు మొదటివారం బట్వాడా ధర రు. 205 లకు దిగింది. ఆ లెక్కన కలకత్తా వనస్పతి కంపెనీకి 12 లోడ్లు అమ్మకాలు జరిగాయి. పైగా ఆలోజుకు స్పాట్ అయిల్ గురించి ఎవరూ వాకబు చేయలేదు. కొద్దిమంది కలకత్తా వర్తకులు మాత్రం రు. 202 లకు అడిగారు.

బ్లాక్ మార్కెట్‌లో బియ్యం అమ్మకం

ఇద్దరికి జుల్మానా

హైదరాబాద్, అక్టోబరు 27: బియ్యం బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించిన వేరానికిగాను రెండవ సిటీ మాజిస్ట్రేటు నిన్న హనన్, అలీ, సయ్యద్ బిన్‌సాలే అనేవారికి చెరో రు 800 లు జుల్మానా విధించారు. విరిద్దరు మీర్ ఆలం మండీకి చెందినవారు.

విద్యావిషయములు

హోమియోపతి పోస్టుద్వారా చదివి, ఎం.డి.హెచ్.డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కూడ ఏర్పాటుచేయబడినది. వ్రాయండి: HIND HOMOEOPATHIC COLLEGE, (A.M.) SONEPAT. (PB.).

కావలెను

ఒంగోలు హెచ్. సి. ఎం. గర్లు హైస్కూలులో పనిచేయుటకు లెక్కం టీచరు (స్త్రీ) లేక 45 యేండ్లుమించిన పురుషుడు) తక్షణం కావలయును. దరఖాస్తులు కరస్పాండెంటుగారికి పంపుచూ, గుంటూరు సర్కిల్ ఇన్‌స్పెక్ట్రెస్సు వారికి కాపీ పంపవలయును.

కరస్పాండెంటు.

ప్రకటన

రాయదుర్గం మునిసిపాలిటీ

తేది 12-10-1964 ఆంధ్రపత్రికలో ప్రకటించిన యీ మునిసిపాలిటీ తాలూకు 1964—65 సంవత్సరమునకు ప్రింటింగు మరియు బైండింగు టెండర్ల కాల పరిమితి 29-10-1964 వ తేదీ సా॥ 4 గంటవరకు పొడిగించబడినది. సా॥ 4-30 గంటలకు అదే రోజున తెరువబడును.

(సం) డి. ఆర్. ఎం. వి. శోభనాచలపతిరావు,
రాయదుర్గం } కమీషనరు \ స్పెషల్ ఆఫీసు
22-10-64 } మునిసిపల్ ఆఫీసు.

క్రీడారంగం

జాతీయ ఫుట్‌బాల్ క్వార్టర్ ఫైనలుకు అస్సాం రాక

గౌహతి, అక్టోబరు 26 : నేడిక్కడ సంతోష్ ట్రాఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అస్సాం గుజరాత్‌ను 8.0 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనల్సు చేరుకొన్నది.

నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఈ టోర్నమెంటులో ఒకేటీము సర్వాధిపత్యం వహించిన పోటీలలో ఇది ఒకటి.

అస్సాం ఇన్‌సైడ్ లెఫ్ట్ అజయ్‌దాస్ వరుసగా మూడుగోలులు (హ్యాట్ ట్రిక్), అందులో ఒకగోలు సాధించడం నేటి పోటీలో మరొక విశేషం.

రాష్ట్రబాడ్మింటన్ పోటీలు

రామచంద్రపురంలో ఏర్పాటు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 26 : డిశంబరు 7 నుంచి 13 వ తేదీవరకు అంతరజిల్లా, మరియు వదవ రాష్ట్రీయ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్సును రామచంద్రపురంలో జరపాలని ఆంధ్ర బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ నిన్న ఇక్కడ ఉపాధ్యక్షుడు శ్రీ పి. నాగేశ్వరరావు అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది. పురుషులకు, స్త్రీలకు, జూనియర్‌లకు ఈ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతాయి.

రామచంద్రపురంలో ఈ పోటీలను నిర్వహించవలెనని సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రరాజుకోరారు.

రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ మువ్వన అప్పారావు, కార్యదర్శి శ్రీ ఎ. రామమోహనరావు, ఉపాధ్యక్షుడు శ్రీ పి. నాగేశ్వరరావు, ప్రముఖ ఆటగాడు శ్రీ కె. రామలింగం ముదలియార్‌ను తూర్పుగోదావరిజిల్లా సంఘ ప్రతినిధి ఒకరిని 1964 రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనేటట్టును నిర్ణయించేందుకు ఎన్నుకున్నారు.

స్త్రీలు, బాలురజట్టును రామచంద్రపురంలో జరిగే పోటీలలో ఎంచుతారు.

రైల్వే ఆటలపోటీలు

ఇక్కడ జరిగిన డివిజనల్ రైల్వేపోటీలో వ్యక్తి ఛాంపియన్‌షిప్‌ను శ్రీ డి. వెంకటేశ్వర్లు (విజయవాడ), టీమ్ ఛాంపియన్‌షిప్‌ను విజయవాడ ఇన్‌స్టిట్యూట్ గెలుచుకొన్నవి.

తెనాలి టేబుల్ టెన్నిస్ పోటీలు

తెనాలి, అక్టోబర్ 25 : తెనాలిలో 'లజపతి రాయి' మెమోరియల్ క్లబ్బు ఆధ్వర్యాన జరిగిన టేబుల్ టెన్నిసు పోటీలలో గుంటూరు హిందూ కాలేజికి చెందిన 17 సంవత్సరాముల వయసుకల ఆటగాడు శ్రీ జి. వి. ఎస్. నీరభ్రదరావు సింగిల్సు పైనలులో గెలవటమేకాక సింగిల్సులో తను ఓడించిన అప్పారావుతోకలసి డబుల్సుకూడా గెలిచారు.

గుంటూరు మెడికల్ కాలేజి విద్యార్థి ఆంధ్రలో ప్రథమంగా మనత సాధించిన శ్రీ ముళిగుండరం సిలోన్ వెళ్లిన కారణంగా యీ పోటీలలో పాల్గొనలేదు.

స్కోరు వివరాలు:

సింగిల్సు: జి. వి. ఎస్. నీరభ్రదరావు, ఆర్. వి. అప్పారావును ఓడించారు. స్కోరు: 21-8, 21-14, 21-15 పాయింట్లు.

డబుల్సు: జి. వి. ఎస్. నీరభ్రదరావు, ఆర్. వి. అప్పారావుగారలు పి. డి. జయరావు, టి. ఎస్. వినోదరావుగార్లను ఓడించారు. స్కోరు: 21-10, 13-21, 21-17, 21-15. ఇదివరలో మెడల్సు పొందినవారి డబుల్సుపోటీలో రమేష్‌కుమార్, హనుమంతరావుగారలు గెలిచారు. స్వ. వి.

వెంకటేశ్వర కళాశాలల పోటీలు

కర్నూలు, అక్టోబర్ 25 : 22 వ తేదీన ఇక్కడ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ అంతర కళాశాలల అరు పోటీలు జరిగినవి. తిరుపతి, అనంతపురం, చిత్తూరు, మదనపల్లి, నెల్లూరు, కడప, కర్నూలు, ఆదోని, ప్రొద్దుటూరు, కావలి కళాశాలలనుండి విద్యార్థులు వచ్చినారు.

బాల్ బాడిమెంటన్ పోటీల ఫలితములు: కావలి కళాశాల మదనపల్లి బి. టి. కళాశాలను రెండుగేములలో ఓడించినది.

29-18.29-15 ఆర్ట్సు కళాశాల, అనంతపురం: పాయింట్లు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ కళాశాల తిరుపతిని 29-18 29-19.

ఉస్మానియాకళాశాల కర్నూలు: ప్రభుత్వ ఆర్ట్సు సైన్సు కళాశాల చిత్తూరు 29-14, 29-22.

బాస్కెట్ బాల్: శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ కళాశాల తిరుపతి, ఆర్ట్సు కళాశాల తిరుపతిని ఓడించినది. 27-10 పాయింట్లు. శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఇంజనీరింగు కళాశాల. తిరుపతి పాలిటెక్నిక్ అనంతపురం 39-35 పాయింట్లు.

క్రికెట్: మదనపల్లి బి. టి కళాశాల, ఆర్ట్సుకళాశాల తిరుపతి జట్లుమధ్య జరిగిన క్రికెట్ పోటీలో మదనపల్లి బి. టి. కళాశాల గెలుపొందినది.

ఫుట్‌బాల్: కడప ఆర్ట్సుకళాశాల, అనంతపుర ఇంజనీరింగు కళాశాలజట్టుపై 4-0 గోల్సుతేడా గెలిచింది. (స్వ. వి.)

ప్రీ ప్రొఫెషనల్ బి. ఎస్‌సి. ఫలితాలు

తిరుపతి, అక్టోబరు 24 : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంవారు 1964 సెప్టెంబర్‌లో జరిపిన క్రింది పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి నంబర్ల వివరము :

వెటర్నరీ సైన్సులో ప్రీ ప్రొఫెషనల్

పార్టు—1 ప్రాథమికపరీక్ష

ఇంగ్లీషు : 69 టు 72 84 86 87 89 92 93 95 98 మరియు 106.

ఫిజిక్సు : 69 70 82 83 94 మరియు 107.

కెమిస్ట్రీ : 69 70 76 83 89 98 99 102 మరియు 105.

బాటనీ : 88 మాత్రం.

జువాలజీ : 69 79 82 94 100 102 మరియు 103.

పార్టు—2 ప్రాక్టికల్

ఫిజిక్సు : 69 73 82 97 101 మరియు 106.

కెమిస్ట్రీ :.74 75 77 78 80 82 90 93 97 101 మరియు 104.

బాటనీ : 70 82 94 103 మరియు 107.

జువాలజీ : 68 70 82 84 85 మరియు 94.

బి. ఎస్‌సి. [అగ్రి] (ఎన్. ఆర్.)

ఇంగ్లీషు : 109 15 టు 20 23 25 28 32 36 టు 38 40 మరియు 43.

ఫిజిక్స్ : 108 13 22 29 మరియు 34.

కెమిస్ట్రీ : 109 టు 15 19 21 22 24 29 35 37 39 40 మరియు 43.

బాటనీ : 110 16 29 టు 31 38 మరియు 39.

జువాలజీ : 124 మరియు 137.

హైదరాబాదు, అక్టోబర్ 25 : రాష్ట్రంలో గత జులై ఆఖరువరకు 877700 ఎకరాలలో వేరుశనగ సందించారు. ఇది నిరుటిపై ఒకటిశాతం ఎక్కువ. గత ఐదేళ్ల సగటుతో పోలిస్తే 20 శాతం తక్కువ.

విశాఖ, శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు, అనంతపురం, నుహబూబ్‌నగర్, నలగొండ, వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో ఎక్కువగా దీనిని నందిస్తారు. మొత్తం ప్రాంతంలో 83 శాతం ఇక్కడే.

మదరాసు వార్తలు

కుటుంబ కార్డులు: జనాభాగణన ప్రారంభం

మద్రాసు అక్టోబర్ 26 : కుటుంబ కార్డుల ఇచ్చివిమిత్తము నగరములో జనాభాగణన ప్రారంభమైంది. నగరములో 38 పోలీసుస్టేషనులు వున్నాయి. ప్రతిస్టేషనుకు 110 మంది హోంగార్డులను జోడించారు. బియ్యం, గోధుమల కోటాల నిమిత్తము నేడు కలెక్టరు ఆఫీసుముందు చిల్లరవర్తకులు, హోటెలదుకాణాలు, ప్రయివేటు కంపెనీల సిబ్బంది సింహాళ ప్రతినిధులు చేరారు.

మద్రాసురాష్ట్ర ఆహారధాన్య వర్తకుల సంఘం ప్రధానమంత్రికి, ఆహారమంత్రికి కేంద్ర రిజర్వులనుండి విరివిగా ధాన్యాలను విడుదల చేయవలసిందిగా టెలిగ్రాములు పంపారు. కొరతవల్ల రాష్ట్రంలో ఆహారపరిస్థితి నానాటికి క్షీణించిపోతున్నట్లు తెలియజేశారు.

తాడేపల్లిగూడెంలోని కేంద్రగిడ్డంగినుండి 5 వేల టన్నుల బియ్యంరవాణాకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అవడి గిడ్డంగులనుండి 5 వేల టన్నులు విడుదలయినాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇస్తామన్న బియ్యాన్ని రవాణాచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తంజావూరునుండి బియ్యం ఎక్కువగా లారీలమీదనే వస్తున్నాయి. నిన్న తంజావూరు నుండి 2500 బస్తాలు దిగాయి. 11 వాగనుల బియ్యం ఎగుమతిచేయాలి. మరో 11 వాగనుల బియ్యాన్ని పైదాపేటలో దింపారు. తంజావూరునుంచి వచ్చేవిఅన్న శిరుపణి ఉప్పుదుబియ్యం వస్తున్నాయి.

శాసనసభ సమావేశం రద్దు

మద్రాసు, అక్టోబర్ 26 : ఈ నెలరంభములో ప్రారంభమైన శాసనసభ, శాసన పరిషత్ సమావేశాలను గవర్నరు నాయుడు వేశారు.

విజయదశమి వుత్సవాలు

మద్రాసు, అక్టోబర్ 26: నెల్లాడు మహాసభవారు విజయదశమినాడు రాయపేటలోని కేపరీస్కూల్లో వుత్సవము జరిపారు. మహా సరస్వతిపూజతో కార్యక్రమం ప్రారంభమైంది. దేవిపూజ మాహాత్మ్యం గూర్చి శ్రీ పి. గణపతిశాస్త్రిగారు ఉపన్యసించారు. శ్రీరావూరి దొరైస్వామిశర్మ అధ్యక్షత వహించారు. శ్రీ వేదం వెంకటరాయశాస్త్రికూడా వుత్సవాలో పాల్గొన్నారు. శ్రీ పి. సూర్యనారాయణశాస్త్రి సందర్శనమర్పణ చేశారు.

లారీల ఢీ : కీనరు మృతి

మద్రాసు, అక్టోబర్ 26 : ఈవలి 22 వ తేదీన తాంబరందగ్గర రెండు లారీలు ఢీకొన్న ఫలితంగా ఒక లారీ క్లీనరు జయరామన్ అనే 25 ఏండ్ల యువకుడు గాయపడ్డాడు, గాయపడిన యువతిని జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు. కాని నిన్నరాత్రి మరణించాడు.

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, అక్టోబర్ 26 : భారత యూనిట్ ట్రస్ట్ యమ్యూటల్ అమ్మకపు ధర యూనిట్ ఒకటికి 10-45 రేపుగూడా యిదే ధర ఉంటుంది.

బొంబాయిలో భయంకరమైన అగ్నిప్రమాదం

మూడు అంతస్థుల భవనం దగ్ధం: కొన్నిలక్షల ఆస్తి పరిశోరమప్రీతి

బొంబాయి అక్టోబరు 26: కేంద్ర బొంబాయిలో జనంతో కిటకిటలాడుతూండే గిర్గామ్ ప్రాంతంలో నేడు పెద్ద పెట్టున అగ్నిప్రమాదం సంభవించి, మోటారు వాహనాల పైర్లగిడ్డంగి, రాష్ట్ర ప్రభుత్వ అమ్మకం పన్ను కార్యాలయాలు కల ఒక మూడు అంతస్థుల భవనం నేలమట్టమైంది. అయితే ప్రాణ నష్టమేమీ సంభవించలేదు.

పోర్టు ట్రస్టు, రైల్వే, నౌకాదళ, హోంగార్డు స్థావరాలనుంచి వచ్చిన దాదాపు 30 అగ్నిమాపక ఇంజన్లు, మంటలను అదుపులోకి తీసుకు రావడానికి మూడుగంటలకు పైగా పని చేయవలసి వచ్చింది. మధ్యాహ్నం 2 గంటలకు కాస్త ముందుగా మంటలు ప్రారంభమయ్యాయి.

భవనంలోంచి లేచినమంటలు ఒకదశలో గిర్గామ్ అంతటా కనిపించాయి. గల్లనిపగ మబ్బులు నుదులు తిరుగుతూ పైకిలేవటం నగరంలోని పెక్కు ఇతర ప్రాంతాలనుంచి కూడా కనిపించాయి.

ఆ సమీపంలోని ఒక రేడియో మరమ్మతుల కేంద్రం, మోటారు వాహనాల మరమ్మతుల గరాజ్ కూడా సాక్షికంగా తగులబడి పోయాయి. దగ్గరలో ఉన్న ఒక ప్రజాతి కేంద్రాన్ని ఖాళీ చేయించారు. అక్కడ చికిత్స పొందున్నవారిని ఇళ్లకో, ఇతర ఆస్పత్రులకో పంపారు.

ఆ ప్రాంతంలోని ఒక సినిమాహాలులో, సినిమా నడుస్తుండగా, అగ్నిప్రమాదం సంభవించిందన్న వార్త తెలిసి జనం బయటకు పరుగెత్తారు. మంటలు సినిమాహాలు వరకూ రాలేదు.

దగ్గరలోఉన్న కార్యాలయాలనుంచి, ఇళ్ళనుంచి జనం, అగ్నిప్రమాదం జరిగినచోటకు గుంపులు గుంపులుగా తరలివచ్చారు. అయితే అగ్నిమాపక చర్యలకు అంతరాయం కలుగకుండా ఉండేందుకు పోలీసులు జనాన్ని దూరంగా ఉంచారు.

ప్రమాదం ఏకారణంవల్ల సంభవించిందో వెంటనే తెలియలేదు కాని, పైర్లగిడ్డంగిలో అది ప్రారంభమై ఉండవచ్చునని అగ్నిమాపక దళం, అధికారి ఒకరు చెప్పారు.

తగులబడిపోయిన భవనం చాలాకాలం నాటిది. దానిలో కలప పుష్కలంగా ఉండటంవల్ల మంటలు ఇట్టే అల్లుకుపోయాయి. ఈ ప్రమాదంవల్ల సంభవించిన నష్టాన్నిగూర్చి అధికారుల అంచనాలు ఇంకా తెలియలేదుగాని, అది కొన్ని లక్షలవరకూ ఉంటుందని అనుకుంటున్నారు.

అమ్మకంపన్ను కార్యాలయాల సిబ్బందిని మరొక ప్రాంతంలోని కార్యాలయానికి పోజరు కావలసిందిగా అధికారులు ఉత్తర్వు చేశారు.

అంతరంగిక శాఖామంత్రి శ్రీ డి. ఎస్. దేశాయ్ ప్రమాదం జరిగినచోటకువచ్చి, అగ్నిమాపక చర్యలను తనిఖీచేశారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైద

'పౌరసత్వ రహితులపై సమాధాన పైఖరి

శాస్త్రి-సిరిమావో చర్చల్లో వెనుకటి విభేదాలు సన్నగిల్లిన సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 27: సింహళంలోని భారతీయ సంతతి భవితవ్యంపై, భారత సింహళ ప్రధానమంత్రుల మధ్య జరుగుతున్న చర్చల పర్యవసానాన్ని గురించి కొంతవరకు నిగ్రహంతో గూడిన ఆశాభావం రాత్రి యిక్కడి వ్యోతకమైంది.

'పౌరసత్వంలేని' వ్యక్తులను యీ ఉభయ దేశాల్లోను సర్దివేసేవిషయంలో, ఒక్కొక్క దేశం స్వీకరించవలసిఉన్న సంఖ్యను గురించి భారత, సింహళ ప్రతినిధివర్గాలమధ్య సాధ్యమైన అభిప్రాయభేదాలను సన్నగిల్లజేయటం కోసం ఉభయదేశాల మంత్రులు నేడు చర్చలు జరిపారు. ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేల సమావేశం యీ చర్చలను పరాకాష్ఠకు తీసుకువెళ్లింది.

రాష్ట్రపతి భవనంలో శ్రీమతి బండారనాయకేకు ఏర్పాటుచేసిన విడిదివద్ద ఉభయ నాయకులమధ్య జరిగిన యీ చర్చలు గంటన్నరసేపు కొనసాగాయి.

వీరి చర్చలు ప్రారంభంకావటానికి కొంచెం ముందు ఉభయ ప్రతినిధి వర్గాల్లోని మంత్రులు సుమారు ఒక అరగంటసేపు సంభాషణలు జరిపారు. సింహళ ప్రధానిని కలుసుకువేముందు ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి తన ప్రతినిధివర్గ సభ్యులతో 20 నిముషాల సేపు గోష్ఠి జరిపారు.

ఈ పాయంత్రం జరిగిన కేంద్ర మంత్రివర్గ ఆవరణ సమావేశంలో యీ చర్చల పురోగమనంపై సమీక్ష జరిగింది న్యాయమైన పరిష్కారాన్ని సాధించటంలో తన సామరస్య సూత్రంపై భారత ప్రతినిధివర్గం ఎంతదూరం వరకు పోగలిగేదీ మాచించేందుకు శ్రీ శాస్త్రి తన సహచరులతో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తున్నది.

అభిజ్ఞవర్గాలు చెపుతున్న దానినిబట్టి, యీ అధికారిక సమావేశం, యింతకు ముందటి చర్చల్లో గోచరించిన అభిప్రాయ భేదాలను సన్నగిల్ల జేయటంలో కొంతవరకు తోడ్పడ్డది.

అయితే ఉభయులకు అంగీకార యోగ్యమైన ఒక సూత్రాన్ని రూపొందించ గలిగే ముందు, ఉభయ ప్రతినిధి వర్గాలమధ్య గల కొన్ని విషయాలకు పరిష్కరించవలసి ఉన్నదని యీ వర్గాలవారు చెప్పారు.

శనివారంనాడు యీ చర్చలు ప్రారంభమైన పిమ్మట, ఒక సామరస్య సూత్రాన్ని రూపొందించటంలో మంచి అభివృద్ధి కానవస్తున్నట్లు యిక్కడ మానించబడుతున్నది.

ఉభయులు సమ్మతించదానికి సహకారం ఈ పౌరసత్వంలేని భారతీయసంతతి సంఖ్య 971 వేలదాకా ఉన్నట్లు తెలుస్తున్నది.

నిన్నటిదయం, భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, మద్రాస్ నిర్మాణాలమంత్రి శ్రీ వి. రామయ్య సింహళమంత్రులైన శ్రీయుతులు ఇలంగరత్నే, ఫెలిక్స్ బండారనాయకేలతో సుమారు 45 నిమిషాలు చర్చలు జరిపారు.

దీనివల్ల ఉభయదేశాల ఉన్నతోద్యోగుల మధ్య దాదాపు ఒక గంటసేపు మంతనాలు జరిగాయి.

ఉభయ ప్రతినిధివర్గాలు నేడు కడపటిసమావేశం జరుపుతారని తెలుస్తున్నది.

శ్రీమతి బండారనాయకే బుధవారంఉదయం సింహళానికి బయలుదేరవలసి ఉంది.

న్యూఢిల్లీలోని బుద్ధజయంతి ఉద్యానవనంలో ఈ 25 వ తేదీన ఏర్పాటైన ఒక ఉత్సవకార్యక్రమంలో సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే తమ దేశంలోని అనురాధపురంవద్దగల పవిత్ర బోధివృక్షం శాలూకు ఒక రెమ్మను భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి బహూకరించారు. ఆరెమ్మను ఉద్యానవనంలో నాటినతరువాత శ్రీ శాస్త్రి దానికి నీరు పోస్తున్న దృశ్యం. చిత్రంలో శ్రీమతి బండారనాయకేను తదితరులను కూడా చూడవచ్చు.

బ్రిటన్‌లో చవాన్ యాత్ర

నవంబరు 11 నుంచీ ప్రారంభం

లండన్, అక్టోబర్ 27: భారత రక్షణ మంత్రి శ్రీ చవాన్ నవంబర్ 11 నుంచి బ్రిటన్‌లో పర్యటన ప్రారంభిస్తారు. ఆయన బ్రిటన్‌లో వారంరోజులు వుంటారు.

బ్రిటిష్ ప్రభుత్వం ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఈ పర్యటన ఏర్పాటైంది.

ఈ సందర్భంలో శ్రీ చవాన్ బ్రిటిష్ ప్రభుత్వంతో రక్షణ సమస్యలను గూర్చి చర్చిస్తారు.

శ్రీ చవాన్‌కన్న ముందు కొంతమంది భారత ఉద్యోగులు బ్రిటన్‌కు వస్తారు. వారు నవంబరు 8 కల్లా చేరుకుంటున్నారు. ప్రాథమిక మంతనాలు సాగిస్తారు.

సింహళానికి చైనా ఋణం

కొలంబో, అక్టోబరు 26: సింహళానికి చైనా ప్రభుత్వం వడ్డీ లేకుండా 25 మిలియన్ రూపాయల ఋణాన్ని ఇవ్వడానికి అంగీకరించింది.

ఇంతకు ముందు చైనా సింహళానికి 50 మిలియన్ రూపాయలు ఋణం ఇచ్చివుంది.

గుజరాత్‌లో ప్రధాని పర్యటన

అహ్మదాబాద్, అక్టోబర్ 26: ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి ఇచ్చటకు అక్టోబర్ 30 న వస్తారు. గుజరాత్‌లో రెండురోజుల పాటు పర్యటిస్తారు.

కైరా జిల్లాలో కంబాయ్‌వద్ద పశు ఆహార కర్మాగారాన్ని ప్రారంభిస్తారు.

తిరిగి నవంబర్ 1 కి ఢిల్లీకి తిరిగివస్తారు

ఉస్మానియా సెనెట్ సమావేశం

హైదరాబాద్, అక్టో 27: ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేట్ సమావేశము అక్టోబరు 31 న ఉదయం 10-30 లకు ఆర్ట్సుకళాశాల పాతభవనాల్లో జరుగుతుంది.

బొంబాయి, కలకత్తా తర్వాత ఇతర నగరాల్లో రేషనింగ్

శాస్త్రి సూచన: గ్రామాల అవసరాలపై వివరణ: నెలకొకరోజు బియ్యం మానాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబరు 26: బొంబాయి, కలకత్తా తదితర పెద్ద నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ అమలు పరచాలని భారత ప్రధాని చేసిన ప్రతిపాదనపై నేడిక్కడ జరిగిన రాష్ట్ర ముఖ్య మంత్రుల, ఆహార మంత్రుల సమావేశంలో నిర్ణయాలు జరగలేదు.

ఐదున్నర గంటలసేపు జరిగిన సమావేశంలో వివిధరాష్ట్రాలు ఆ సమస్యపై విభిన్నాభిప్రాయాలను వ్యక్తంచేసినవి. అక్టోబర్ 27, 28 తేదీలలో జాతీయాభివృద్ధిమండలి సమావేశాలు జరుగనున్నవని, అటుపిమ్మట తిరిగి తాము సమావేశం కాదగునని ముఖ్యమంత్రులు నిర్ణయించారు.

కేంద్రం ప్రతిపాదన అమలులో చిక్కులు వున్నవని మహారాష్ట్ర, మద్రాసు ముఖ్యమంత్రులు తెల్పినారట.

ఆక్రమ లాభార్జన వరులపై గట్టిచర్యలకు ముఖ్యమంత్రులు మొత్తంమీద అంగీకరించారు. అయితే ఇందుకు సంబంధించిన నివారణే తయారు కాలేదట.

కలకత్తాలో పదిపిసైపై కంట్రోలువల్ల చిక్కులు చాలా తొలగిపోయిన సంగతి గమనించ దగునని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పినారు.

ఆహారధాన్యాల సంపీపై శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన ప్రతిపాదనలను యిలా సమీక్షించవచ్చు.

(1) పదిలక్షలూ అంతకంటె ఎక్కువ జనాభావున్న బొంబాయి, కలకత్తా, తదితర నగరాల హద్దులలో తీవ్రమైన కట్టుదిట్టాలుచేసి చట్టబద్ధమైన రేషనింగ్ అమలుపరచడం.

(2) లక్షా, అరవైకంటె ఎక్కువ జనాభావున్న పట్టణ ప్రాంతాలలో లాంఛనపు రేషనింగ్ అమలుపరచడం (రెండులక్షల జనాభా, ఐదులక్షల జనాభా అనే సూచనలుకూడా వచ్చినవి).

(3) పెద్ద నగరాలసంగతి అటుండగా పారిశ్రామిక నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ అమలుపరచడం.

(4) చౌకధరాలలో దిగుమతి బియ్యం గోధుమలకు ధరలు పునర్నిర్ణయించడం.

శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి తన ప్రసంగంలో దోషులైన వర్తకులను కఠినంగానే కాక శీఘ్రంగా శిక్షించేందుకు ప్రతిజిల్లాలోను ప్రత్యేక న్యాయాధికారులు వుండాలని, అన్ని దుకాణాలకు లైసెన్సులు వుండాలని, హెచ్చు ధరలకు అమ్మినవారికి పెద్ద జరిమానాలు విధించాలని అన్నారు.

తిరిగి, సాయంకాలం కూడా శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి, శ్రీ సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రసంగించారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి శ్రీ శాస్త్రి సూచించిన కంట్రోల్సును బలపరచినట్లు తెలుస్తున్నది. దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నందా గూడా మాట్లాడారు.

చర్చలలో క్రిందిరాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు:

ఆంధ్రప్రదేశ్, మద్రాసు పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ రాజస్థాన్ హరియానా, మైసూర్ పంజాబ్ అస్సాం బీహార్, గుజరాత్ కాశ్మీర్ మహారాష్ట్ర కేరళ ప్రతినిధిగా గవర్నర్ శ్రీ వి. వి. గిరి మధ్యప్రదేశ్ ఆహారమంత్రి శ్రీ గౌరీ శర్మ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమగ్ర ప్రణాళిక: శాస్త్రి సూచన

ప్రధాని ప్రారంభోపన్యాసంలో వ్యవసాయోత్పత్తి వృద్ధికి సమగ్రపథకం తయారు చెయ్యాలని, అఖిలభారత విధానం పరిధిలో సమర్థమైన సంపిణీ పద్ధతి అమలులోకి తేవాలని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రులకు స్వాగతం చెప్పినప్పుడు ఆహారధాన్యాల ధరల సంఘం (ఝా కమిటీ) సిఫారసుల ఆంతర్యాన్ని వివరించారు. వీటి ఆధారంగానే ధాన్యం, బియ్యం, గోధుమ, రాగులు, మొక్కజొన్నలకు జాతీయ ప్రాతిపదికపై ధరలు నిర్ణయించడం జరిగిందన్నారు. వర్తకుల లాభాలను ఖండించారు.

ఉత్పత్తిదారులకు ధరలు నిర్ణయించే టప్పుడు ఉత్పత్తి అంశాలు దృష్టిలో వుంచుకోబడినవన్నారు. టోకు చిల్లర వర్తకులకు న్యాయమైన లాభాలకు అవకాశం చూపబడిందన్నారు.

వరిపంట ఈసారి పుష్కలంగా వుంటుందని, రబిపంట కూడా చాలా సంతృప్తికరంగా వుంటుందని ఆహారమంత్రి చెప్పారు.

ఝా కమిటీ సిఫారసులను దృష్టిలో పెట్టుకొని ఆహారవిధానం నిర్ణయించవలసిందిగా ముఖ్యమంత్రులను అభ్యర్థించారు.

అనంతరం జరిగినచర్చలో ఉత్పత్తిదారులకు లాభదాయకమైన ధరలు నిర్ణయించినందుకు ముఖ్యమంత్రులు అందరూ హర్షం వెలిబుచ్చారు. ప్రభుత్వాన్ని మెచ్చుకొన్నారు.

తక్కావీ ఋణాలను వస్తురూపేణా వసూలు చెయ్యడం కష్టమని కొందరన్నారు. వీలైనంత వరకు కృషిచేస్తామని ఇంకొందరు చెప్పారు.

కుటుంబకార్డుల పద్ధతి బాగా సాగుతున్నందువల్ల చట్టబద్ధమైన రేషనింగ్ అవసరంలేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ చెప్పినట్లు తెలుస్తున్నది.

ఒకటి రెండు రోజులలో శిక్ష: శాస్త్రి సూచన

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తన ప్రసంగంలో దోషులైన వర్తకులను అప్పటికప్పుడే, అనవసరకాలయాపనలేకుండా, విచారించి శిక్షించవలెనన్నారు. అరోజుకారోజే, మహాఅయితే రెండురోజులలో కేసులను పరిష్కారం చెయ్యవలెనన్నారు. ఇందుకు ప్రత్యేకాధికారాలున్న ఒకరు లేక అంతకంటె ఎక్కువ మంది మేజిస్ట్రేటులు ప్రతిజిల్లాలోను వుండాలన్నారు. సాక్షులను పిలవడం, సాక్ష్యాలు తీసుకోడంవంటి దీర్ఘకాల పద్ధతులు వుండరాదని, పటువంటిచర్యలు తీసుకొనకపోతే కంట్రోల్సు, రేషనింగ్ బాగావనిచెయ్యవని అన్నారు.

దోషులకు చాలా హెచ్చు జరిమానాలు విధించి లైసెన్సులు రద్దుచెయ్యాలన్నారు. రేషనింగ్‌కు దిగితే అది ఫలప్రదమయ్యేందుకు గట్టి ఏర్పాట్లు జరగాలన్నారు. కంట్రోల్సు, ఇతర కట్టుదిట్టాలూ తన కిష్టంలేకపోయినా గత్యంతరం లేక అమలు పరచవలసివస్తున్నవన్నారు. కలకత్తాలో ఏర్పాట్లు ఫలప్రదమైనందుకు తనకు కొంత ఉత్సాహం వచ్చిందన్నారు. ముందు కలకత్తా, బొంబాయిలలో పూర్తి కంట్రోలు, రేషనింగ్ వుండాలని, ఆ తర్వాత పదిలక్షలకుమించివున్న నగరాలు అమూర్గం అనుసరించాలన్నారు.

ఏడాది ఆ ప్రాంతంలో ప్రజాపనులను మరింత బాగా ప్రభుత్వం నెరవేర్చగలదనే గట్టివిశ్వాసం తనకు కలదన్నారు.

నగరాలలో ఇన్ని కట్టుదిట్టాలు పెట్టడంలో ఉద్దేశం గ్రామీణప్రాంతాలకు మరింత ఆహారధాన్యాలు విడుదల చెయ్యడమని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలనుంచి చాలాహెచ్చుగా నగరాలు ఆహారధాన్యాలను తెచ్చుకొంటున్నవన్నారు. సిద్ధనగరాలలో కంట్రోల్సు విధిస్తే గ్రామాలకు మరికొంత కోటా పుంటుందని తెలియజేశారు. క్రమక్రమేణా పల్లెల్లోని చౌకడిపోలను ఎత్తివెయ్య వీలవుతుందని, భూమిలేనివారికి, బలహీనులకు, వికలాంగులకు ఆహార పదార్థాలు సప్లయి చెయ్యడానికి ప్రత్యేకపు ఏర్పాట్లు అవసరమని అన్నారు.

బట్టలపై కంట్రోలు

ఆహారధాన్యాలతోపాటు వస్త్రములు, వనస్పతి, చక్కెర, వంటలకువాడే నూనెకూడా కంట్రోల్సుకు బద్ధం కావాలన్నారు. వీటిని ఆహార సప్లయికార్డులలో ఉదహరించవచ్చునని, లేదా వీటికి విడికార్డులు జారీచెయ్యవచ్చునని సూచించారు.

రాష్ట్రాలు ధాన్య సేకరణకు ప్రత్యేక కృషి జరపాలన్నారు. వివిధశాఖలమధ్య సహకారం అవశ్యకతను, వివిధ కార్యక్రమాల సమన్వయం అవశ్యకతను ప్రధాని వివరించారు.

ఆహారపదార్థాల రవాణా విషయంలో ఏ రాష్ట్రానికారాష్ట్రం తనగురించే ఆలోచిస్తే దేశంలో సంక్షోభం తప్పదన్నారు. దేశావసరాలను మొత్తంగా దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని సలహాయిచ్చారు. మిగులు రాష్ట్రాలు కొన్ని దుస్సాహసాలకు దిగక తప్పదన్నారు.

ఆహారధాన్యాల దిగుమతితో విదేశీద్రవ్య యిబ్బందులుగురించికూడా ప్రధాని ప్రస్తావించారు.

నెలలో కనీసం ఒక్కరోజు అయినా బియ్యం వాడకం మానుకోవాలంటూ గాంధీజీ దేశంలో ప్రజలు ఈపాటి త్యాగానికి వెనుదీయరన్నారు. గోధుమకంటె బియ్యం దిగుమతి కష్టమని వెల్లడించారు.

ప్రధాని విడిగా ముఖ్యమంత్రులతో నేటి సాయంకాలం గంటకుపైగా చర్చలు జరిపారు.

ఉపాహారాలకు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్‌కు రు 1.3 కోట్లు కేటాయింపు

హైదరాబాద్, అక్టోబరు 26: ఇటీవల భారత ప్రభుత్వము మంజూరు చేసిన ఉపాహారాల ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం క్రింద రు. 1.3 కోట్లు ఆంధ్ర ప్రదేశ్‌కు లభిస్తాయి.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ జాయంటు కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు నాయకుడుగావున్న ఒక బృందము ఉపాహారాల అభివృద్ధి కార్యక్రమంగూర్చి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో చర్చించారు. ఈ మొత్తము లోగడ మంజూరుచేసిన రు 86 లక్షలకు అదనము అని శ్రీ నాయుడు తెలియజేశారు.

అదనముగా లభించే రు 1.3 కోట్లు ఈ విధంగా ఖర్చుచేయదలచారు.

మత్స్య పరిశ్రమ: రు 45 లక్షలు
కుక్కుట పరిశ్రమ: రు 25 లక్షలు, కూరలు పల్లు రు 38 లక్షలు, కుప్పెరువు వగైరాలకు రు 22 లక్షలు.

దీపావళికి

10% ప్రత్యేక రిబేటు

నవీన పద్ధతులలో అనేక రంగులలో
నేయబడిన కాలానుగుణమైన ఫాషన్లలో
చేనేత చీరలు మరియు చోళీలు

ఇవి ఎంతో పొదుపు కూడ.

ధోవతులు, బుష్ షర్టులు, టైలు, ప్రింట్లు వగైరా

హాండ్‌లూమ్ హౌస్,
9, రత్తన్ బజార్, మద్రాసు-3
ఫోన్: 33979, 32019

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ హెల్తు ఇంజనీరింగ్ శాఖ

టెండరు నోటీసు

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. హెచ్. తూర్పువిభాగము, గోరీమాన్షన్, కొత్తపేట, గుంటూరు-1 వారిచే 26-11-64 తేదీ మ॥ 3-00 గంటలవరకు సీలువేసిన టెండరులు నిర్ణీత ఫారములో అందుకొనబడి, అదేరోజు సా॥ 4-00 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు మరియు స్పెసిఫికేషనులు 27-10-64 నుండి 9-11-64 తేదివరకు సప్లయిచేయబడును. వీటిని వారి ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పి. హెచ్.) విజయవాడ వారికి చెందునట్లు "పి. డబ్ల్యు. III అడర్ రెమిటెన్సెస్" బాలాకు చెందునట్లు క్రెడిటరీలో చెల్లించి సదరు చలానాను దరఖాస్తుకు జతపరిచి సూపరింటెండింగ్ ఇంజనీరు (పి. హెచ్.) తూర్పు విభాగము వారికి దాఖలుపరచి టెండరు ఫారములు పొందవలయును.

ప్రతి అయిటమునకు వేర్వేరుగా యీ క్రింద 5-వ కాలంలో తెలుపబడినట్లు టెండరు ఫారముల ఖరీదును క్రెడిటరీలోచెల్లించి ప్రతి అయిటమునకు వేర్వేరు దరఖాస్తులు పంపుచూ, ఆయా పనులను అందు వివరముగ వ్రాయవలయును.

డిపాజిటుమొంటు వారిచే జారీచేయబడు దరఖాస్తులలోనే టెండరులు దాఖలు చేయవలయును. టెండరులోపాటు, 6-వ కాలంలో సూచింపబడిన ధరావతు సొమ్మును టెండరు షెడ్యూలులో వివరించబడిన విధముగా చెల్లించనవేకాని టెండరులు అంగీకరించబడవు

సూపరింటెండింగ్ ఇంజనీరు (పి. హెచ్.), తూర్పు విభాగము వారు అన్ని లేక యే టెండరునైనను ఎట్టి కారణములు సూచకకే నిరాకరించుటకు అధికారము కలిగియున్నారు.

వ. నెం.	పనిపేరు మరియు వివరము	కాంట్రాక్టు విధము	టెండరు ఫారము ఖరీదు	పూర్తిచేయవలసిన కాలము	డిపాజిటు చేయవలసిన ధరావతు సొమ్ము
	విజయవాడ సివేజి స్కీమ్ - బ్లాక్-III			రు.	రు
1.	టెంచిలు త్రవ్వుటలో మట్టిపని, స్టోన్‌వేర్ సీవర్స్‌ను లేయింగ్, జాయింటింగ్ మరియు టెస్టింగ్; మాన్‌హోల్స్, వెంటిలేటింగ్‌షాఫ్ట్స్, ఫ్లష్ టాంక్స్, డ్రాప్ జంక్షన్స్ వగైరా, బ్లాక్-III బ్రాంచి సీవర్ నెం. 195 నుండి 239 వరకు పూర్తిగ	L. S.	15-30	లొమ్మిది నెలలు	1 950/-
2.	-డిటో- బ్లాక్-III బ్రాంచి సీవర్ నెం. 120 నుండి 194 వరకు	L. S.	20-40	పన్నెండు నెలలు	5 250/-
3.	-డిటో- బ్లాక్-III బ్రాంచి సీవర్స్ నెం. 58 నుండి 82 వరకు మరియు 95 నుండి 111 వరకు	L. S.	18-36	లొమ్మిది నెలలు	2,820/-
4.	-డిటో- బ్లాక్-III బ్రాంచి సీవర్స్ నెం. 1 నుండి 57, 83 నుండి 94 మరియు 113 నుండి 119 వరకు	L. S.	20-40	పన్నెండు నెలలు	6,800/-

తూర్పు విభాగము, గుంటూరు-1.

(సం) ఎం. వి. సూర్యప్రకాశం,
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. హెచ్

'లేత్' అతనికి జీవితమార్గాన్ని చూపనీయండి!

రామ్‌లాల్: అబ్దుల్, నా కుమారుడు నారాయన్‌కు మీ వర్క్‌షాపు చూపించ తెచ్చాను.

అబ్దుల్: చాల సంతోషం, రామ్‌లాల్! నారాయన్, ఇప్పుడు నీ చదువు అయిందిగదా, తర్వాత యేం జేస్తావు?

నారాయన్: దాదాజీ, మీ సలహాను పొందుటకే వచ్చివున్నాము.

అబ్దుల్: సంతోషంగా యిస్తాను. ముందుగ మా వర్క్‌షాపును ఒకసారి చూడ్దువు గాని, పద!

రామ్‌లాల్: అబ్దుల్, నీ వర్క్‌షాపును చాల రోజుల తర్వాత చూస్తున్నాను. ఇప్పుడు దీనిని నీవు చాలవృద్ధిచేశావు.

అబ్దుల్: మీరు చెప్పింది నిజమే. నేను హరిహార్ లేత్ తో దీని ప్రారంభించాను. తర్వాత తెలివితో, శ్రమతో, మంచితనముతో నా వ్యాపారం ఆ ఏటికాయేడువృద్ధిఅయినది

రామ్‌లాల్: నీ అభివృద్ధి నాకు ఆనందంగా వుంది. కాని, నీవు మైసూర్ కిర్లోస్కర్ లేతులే ఎందుకు వాడుచున్నావు?

అబ్దుల్: రామ్‌లాల్‌జీ! నేను మొదట కొన్న లేత్ సంతృప్తికరంగ పనిచేసినందున మరొకటి కొన్నాను. తర్వాత మైసూర్ కిర్లోస్కర్ లేతులే వాడవలయు ననుకొన్నాను. పేరుగాంచిన సంస్థచే తయారైన యీలేతులు మన్నిక కలిగి, దృఢమైనవిగను డిజైను, నిర్మాణములలో క్రొత్త విధముగను వున్నవి ఎక్కువ సర్వీసింగ్ కూడ అనవసరము మరియు ఇవి ఎంతో పొదుపు కూరుస్తున్నాయి.

రామ్‌లాల్: మరి నారాయన్ భవిష్యత్తుగూర్చి మీ సలహా ఎమిటి?

అబ్దుల్: మీరు నా వర్క్‌షాపు చూడడంలోనే నాసలహా యిమిడి వుంది. నేను కిర్లోస్కర్ లేత్‌తో ప్రారంభించినట్లే అతడిని కూడ స్వతంత్రంగా ఒక వర్క్‌షాపును ప్రారంభించమనండి అతడికి కిర్లోస్కర్ లేతుల విషయంలో అవసరమైన శిక్షణ యిక్కడ యిస్తాను.



Kirloskar Lathes - Pilots of Progress

తయారుచేయువారు: ది మైసూర్ కిర్లోస్కర్ లి॥

రిజిస్టర్డు ఆఫీసు: యంత్రపూర్ పి.ఒ., హరిహార్ (మైసూరు స్టేటు)

రయచేసి సంప్రదించండి: బాల్లిబాయ్ & కంపెనీ ప్రైవేట్ లి., 3-153, బ్రాడ్వే, మద్రాస్: 10-16-1456, మునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ; రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

MK 964

విరాళంకమగాను ఆకర్షణీయముగాను ప్రాయపడు.
షిల్
హౌస్‌టెక్స్ సెక్స్ సిరాలు
ఇండస్ట్రియల్ కెమికల్ కార్పొరేషన్
మద్రాసు-41

FREE ONE Swiss WATCH

VIJAYA RAJAN WATCH Co
P.O. BOX No.3068, BOMBAY. 3.

ఏర్ కింగ్ ట్రాన్సిస్టర్

జపాన్‌చే కనుగొనబడిన బేబు రేడియో. పెద్ద రేడియోలాగ వలుకుతుంది. అన్ని ట్రాన్సిస్టరులు, లౌడ్‌స్పీకరులు గ్యారంటీ. జపానుతయారీ. మీరు ఇష్టమైన చోట సంగీతం, వార్తలు వగైరా వినండి. గ్యారంటీగా ప్రపంచమందలి ప్రతిస్టేషనుస్థానికంగా వినబడును. వినటానికి సిద్ధంగాసంపబడును టార్చిసెల్సుతోపనిచేయును. ఆమనైనది. అందమైనది తేలికైనది, సబ్బుపెట్టెవలె చిన్నది 3 సంవత్సరాల గ్యారంటీతోనెం. AM55వెల రు.45/50 పి. పి. పి ఛార్జీలు రు 4/- రేడి యోకు లెదర్ కేసు రు. 5/-.

Sulekha Traders (APM-49)
Phapala, Aligarh.

మరల వస్తూంది!

రెండు యేండ్ల తరువాత, బ్రహ్మాండమైన, మనోజ్ఞమైన కార్నివాల్
* "వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శనము", వరంగల్లు *
(ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ వారి యాజమాన్యము)
పారిశ్రామిక, వాణిజ్యవస్తుప్రదర్శనమునకు ఒకమంచిఅవకాశం
తేదీ 14-11-1964 నుండి 10-12-1964 వరకు
సెంట్రల్ జైలు ఎదుర, వరంగల్లు.
స్టాల్సుకు దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది: 2-11-64
హాస్టల్స్, సైకిల్ స్టాండ్స్ వేలం వేయు తేది: 31-10-64
బి. రవీంద్రనాథ్, జనరల్ సెక్రటరీ.

ఎండుగకు ఏసంధైన విందు
పండుగకు ఏసంధైన విందు

* గ్లామర్ క్వీన్ చీరలు * అప్సరస చీరలు
* పెర్ల్ కాటన్ సూటింగులు * అసలైన టెరిలెన్ షర్టింగులు
* వాష్ అండ్ వేర్ డ్రెస్ మెటీరియల్స్

మా షాపు అక్టోబరు 25, నవంబరు 1 వ తేదీ ఆదివారములు కూడా డిపాజిట్ తెరిచి వుంచుతారు.

cal-cloth వారి వస్త్రాలు 175 మౌంట్ రోడ్ మద్రాసు-2
క్యాలిక్లాత్

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ ఆశ్వయుజ బ॥ అష్టమి 1964 సం॥ అక్టోబర్ 28 బుధవారం బు॥ అష్టమి వ. 2-38; పుష్యమి వ. 12-59; వర్జ్యం రా. 1-22 ల 2-55 కు.

బ॥ నవమి అక్టోబర్ 29 గురువారం గు॥ నవమి వ. 1-12; ఆశ్లేష వ. 12-13; వర్జ్యం రా. 12-0 ల 1-35 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
గొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ ఆశ్వయుజ బ॥ అష్టమి
బుధవారం

వైద్య సౌకర్యాలు

వైద్య సౌకర్యాలు అన్నవి ప్రజలకు అందుబాటులోను, సాధ్యమైనంత సమీపంలోను వుండాలి. వైద్యం చేయించుకోడానికి అనేక మైళ్లదూరం వెళ్లవలసిన అవస్థ తప్పని ఊళ్లు మన రాష్ట్రంలో అత్యధికంగా వున్నాయి. అంటే ఆధునిక వైద్య సౌకర్యాలకు నోచుకొనని జనం, నాటువైద్యానికి తమ్ము తాము అర్పించుకుంటున్న జనం రాష్ట్రంలో లక్షోపలక్షలమంది వున్నారు వీరందరికి త్వరితగతిని వైద్యసదుపాయాలు కల్పించడం సులభ సాధ్యంకాని విషయమే అయినా రాష్ట్రంలోని అధిక సంఖ్యాకులు గ్రామాలలో నివసిస్తూ వుంటారు గనుక, వారికి ఆధునిక వైద్య సౌకర్యాలు లభ్యమయేట్లు చూడడం సోషలిస్టు పద్ధతులను అనుసరిస్తున్నామని చెప్పే ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యం అవుతుంది. ఈ దృష్టితోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పథకం అమలు జరుగుతున్నది. అయితే ఈ కార్యక్రమంకూడా లోపభూయిష్టంగావుంది. కేంద్ర ఆరోగ్యమండలి చర్చలవల్ల ఈ కేంద్రాలు చాలా చోట్ల వైద్యులులేక అట్లాపడివున్నట్లు, వీటికి మంచి భవనాలు లేకుండా వున్నట్లు విదితం అవుతున్నది. ఈ పరిస్థితి ఇట్లా వున్నదంటే అది మన కార్యక్రమాలలో, వాటి నిర్వహణలో ఎటువంటి అన్వవస్థ ఏర్పడివున్నదో స్పష్టపడుతుంది

ఈ కేంద్రాల ఏర్పాటు కార్యక్రమానికి ప్రపంచరాజ్య సమితి తాలూకు సంస్థ సహాయం చేస్తున్నది అట్టి సహాయంతో ఇది ఇంత అధ్వాన్నంగా వున్నప్పుడు మనకుమనమై నిర్వహించుకోవలసిన కార్యక్రమాలు ఇంకా ఎంత అధ్వాన్నంగా వుంటాయో చెప్పనవసరం లేదు. ఈ స్థితి రాష్ట్రంలోని ఆస్పత్రుల విషయంలో ఎక్కువ యథార్థంగా కనిపిస్తుంది. డాక్టర్లు లేనిఆస్పత్రులు, సరియైన సౌకర్యాలు లేని ఆస్పత్రులు, నైద్యం విషయంలో ప్రాలుమాలికలు చేసే ఆస్పత్రులు, రోగులపట్ల ఉదాసీనంగా వ్యవహరించే ఆస్పత్రులు చాలా వున్నాయి. కాబట్టి ఆస్పత్రుల విస్తరణకు పూనుకునేముందు వాటిలో ఈ రకం అవలక్షణాల నన్నింటిని చక్కబెట్టుకోవలసిన అవసరం కన్పిస్తుంది.

ఆస్పత్రుల విషయంలో ఇంకో అంశంకూడా ఆలోచించవలసివుంటుంది. కొన్నికొన్ని సందర్భాలలో ప్రభుత్వ ఆస్పత్రులకు పోవడంఅంటే ప్రజలలో భయంకూడా ఏర్పడుతుంటుంది. ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లను మన్నన చేస్తున్నంతగా జనం ప్రభుత్వ ఆస్పత్రులను మన్నించడంలేదు. ఇందుకు కారణం ఏమిటోకూడా ప్రభుత్వం పరిశీలన చేయించవలసి వుంటుంది.

ఇప్పుడు రాష్ట్ర ఆరోగ్య మంత్రి తాలూకా కేంద్రాలలోని ఆస్పత్రులను వచ్చే ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం సంకల్పించిందని ప్రకటిస్తున్నారు; ఇది మంచి సంకల్పమే. ఆ ఆస్పత్రులను అభివృద్ధిపరచడంవల్ల జనం కొన్నికొన్ని రకాల జబ్బులకు వైద్యం చేయించుకునే నిమిత్తం దూరపు ఆస్పత్రులకు పోనవసరం లేకుండా కొంతవరకు మేలు జరుగుతుంది. అయితే ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని ముందు రాష్ట్రంలో ఎక్కువగా వెనుకబడివున్న ప్రాంతాలలో ప్రారంభించడం ముఖ్యం. తెలంగాణా ప్రాంతంలో నేమి, రాయలసీమ ప్రాంతంలో నేమి ఇటువంటి సౌకర్యాలు చెప్పుకోతగినంతగా లేవు. కాబట్టి ముందు ప్రభుత్వం ఆ ప్రాంతాలపై దృష్టిని కేంద్రీకరించి కార్యక్రమాన్ని అమలు జరపాలి.

డాక్టర్ల కొరత సమస్య ఎప్పుడూ వుండనేవుంది. అందువల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జి. సి. ఐ. ఎం. లు పనికిరారని సమితి సంస్థభావిస్తూవున్నందున, ఆ డిగ్రీలుగల డాక్టర్లను ప్రభుత్వం తన ఆస్పత్రులలో నియమించడంవల్ల కొంత మేలు జరుగుతుంది.

ఈ వైద్య సౌకర్యాల విస్తరణ విషయంలో ప్రభుత్వం తాలూకా స్థాయివద్దతిలో ఆలోచించడం పరిస్థితులకు అనుగుణమై కన్పించదు. పంచాయతీ రాజ్యం అంటూ ఏర్పడిన తర్వాత పెద్ద పంచాయతీ గ్రామాలను (అవి కూడా కొద్ది మాత్రపు పట్టణాలుగా తయారైనాయి.) దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేయవలసివుంటుంది. జనాభా పెరుగుదల వల్ల నేమి, ఇంకా ఇతర కారణాల వల్ల నేమి పూర్వపు తాలూకా కేంద్రాలస్థితి ఇటువంటి పెద్ద గ్రామాలయందు కుదురుకొని పోతున్నది. కాబట్టి అటువంటి గ్రామాలలో ఆస్పత్రులను నెలకొల్పి వాటిని అభివృద్ధి పరిస్తే, అప్పుడు ఎక్కువమందికి ఎక్కువ గ్రామాలకు వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చినట్లు, సాన్నిహిత్యం సమకూర్చినట్లు అవుతుంది.

రవాణా సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో జిల్లా కేంద్రాలలోని ఆస్పత్రులనుకూడా ఇప్పటికంటె పెద్ద ఆస్పత్రులుగా పెంపొందించడం ఎంతైనా అవసరం.

బియ్యం, గోధుమలు చక్కెర పంపిణీ

బెంగుళూరులో ఏర్పాట్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 27: ఒక్కొక్క కుటుంబానికి కనీసం 20 కిలోల బియ్యం, 12 కిలోల గోధుమలు, చక్కెర కూడా పంపిణీచేసే నిమిత్తము 15 లక్షల జనభాకల బెంగుళూరు నగరంలో కుటుంబాల వారికి 3 లక్షల గుర్తింపు కార్డులను మైసూరు ప్రభుత్వం జారీ చేయాదలచిందని, యీ కార్డుల వారికోసం నగరంలో 1000 చౌకధర దుకాణాలు తెరువబడుతవని మైసూరు ఆహారశాఖ మంత్రి ఈ. ఎం. వి. కృష్ణప్ప విన్న శక్కడ చెప్పారు.

ఒకటి రెండురోజులు మైసూరు ప్రభుత్వము ప్రజలకు బియ్యం, గోధుమలు చక్కెర సరఫరా చేయగలదని, ఇంతలో కొత్తపంట తాలూకు బియ్యం వస్తానిని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లాలో బియ్యం కరువు; చౌకడిపోల నిర్వహణ తీరు

బియ్యము వ్యాపారంలో అన్ని వర్గాలకు లాభాలు సమాన పద్ధతిని ఉండాలని, మిల్లర్లు ఆందోళన అరికట్టాలని ప్రభుత్వం వారు కిలో 60 పైసలమండి ఒకేసారి 66 పైసలకు పెంచారు. ఈ ధరకు అమ్మకం చేయాల్సిన బియ్యం తెల్లని నూచి రకానికి చెందినవి. అయితే ప్రారంభంనుండి డిపోలకు మిల్లర్లు సరఫరా చేస్తున్న బియ్యం మామూలుదానికి అనువుగాను, వాడడానికి పనికి రానివి కావటంవల్ల అనేక సందర్భాలలో వాడకందారులు డిపోలవారిని, ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగులను అతి తీవ్ర భాషలో దుయ్యబట్టటం సాగిస్తూ తున్నది. అయినా ఇందుకు సంబంధించిన ఏ ఒక్క అధికారి కూడా డిపోలకు సక్రమంగా మంచి రకం బియ్యం సరఫరాకు పూనుకోకపోవటం బహిరంగంగా కన్పిస్తున్న కష్టమింపరాని నేరంగా ఉన్నది.

ఇక మిల్లర్లు ఇతర రాష్ట్ర వర్తకులు కొంటున్న విపరీత ధరల కాశించి, దాచివలన వచ్చే లాభాలను దృష్టిలో పెట్టుకుని ఎగుమతులకొరకు 75 కిలోల ధ్యాం బస్తా రు. 35 లు వరకు కొనటం జరుగుతున్నది. ఈవిధంగా కొన్నదానిలో ఎంత శాతం స్థానిక ప్రజల అవసరాలకు అమ్మే బియ్యానికి ఉపయోగిస్తున్నారు? అధికభాగం ధ్యాం మిల్లర్లు వారి సరఫరి కొనుగోలు ప్రకారమే 75 కిలోల బస్తా రు. 28 లకు మించదు. ఈ 28 రు. లు ధరపైన ప్రస్తుతం బియ్యం టోకు ధర కిలో 64 పైసలకు సరఫరా చేసినట్లయితే ఒక కిలోకు 6 పై. లాభముంటుంది. ఈ లాభము చాలదన్నట్లు పాలిష్ తగ్గించటంవలన కిలోకు నుల్ 4 పైసలు అదనంగా లాభం పొందటం సాగిపోతున్నది.

దీని వలన వచ్చే లాభ నష్టాలను కూడా ఒకసారి ఈ సందర్భంలో పరిశీలించటం అవసరం. తవుడు, చిటు దిగుబడి తగ్గిపోవటంతో తవుడు ధర రు. 15 ల నుండి రు. 20 లకు పెరిగి పశువుల గ్రాసానికి కరువు ఏర్పడుతున్నది.

ఈ పరిస్థితులన్నీ అధికారులకు తెలియవనేందుకు వీల్లేదు. ఈ మధ్యయందుకు సంబంధించిన అధికారితో చేసిన ఇష్టాగోష్ఠి సమావేశములో ఈ ఉద్యోగి చెప్పిన అభిప్రాయాలు ఇవి: "అధికారుల్లో అధిక భాగం (ఉన్నతాధికారులు కూడా) మిల్లర్ల విధానాలకు వ్యతిరేకంగా చట్టాలను, నిబంధనలను అమలు చేయటం కష్టమనీ, అలా జరిగిన వారం రోజుల్లో ఆ అధికారి బదిలీ చే అధికారి బదిలీ కావటం, మరో శాఖకు మార్చటం జరిగి తీరుతుంది. ఎప్పటి విషయాలను అప్పుడే పెద్ద అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా, వారేపీ 'పూసుకోవటంగాని, తాము తీసుకున్న చర్యలను సమర్థించుకుంటాంటి పనులు బహు అరుదుగా జరుగుతున్నాయి. అవునరమైతే మిల్లర్లకు పైదిరాబాదునుండే ఆ దేశాలు తెచ్చుకోగల శక్తి కలిగి ఉన్నారు. అందువల్ల అధికారులొక్కరి వల్లనే ఆహార సమస్య, పరిష్కారం జరగడంలేదు" అని వారు చెప్పారు. మిల్లర్ల ప్రభావంపై ఉన్నప్పుడు, అధికారులు మంచి బియ్యం డిపోలకుసరఫరా చేయాలని మిల్లర్లను నిర్బంధం చేయటం జరగడనేది పై సంభాషణనుబట్టి తేలిపోతున్నది. ఇక మిల్లర్ల లాభాలు ఇలా ఉన్నవి :—

కొనుగోలు ధాన్యం	గిట్టుబాటు పాలిష్ తక్కువ రకం బియ్యం	గిట్టుబాటు పూర్తి పాలిష్ బియ్యం	అమ్మకం ధర	లాభం రకం	శాతం
కింటాలు	క్వింటాలు	క్వింటాలు	క్వింటాలు	పాలిష్ తక్కువరకం	23
రు. 38 లు	రు. 52 లు	రు. 56 లు	రు. 64 లు	పూర్తి పాలిష్ రకం	14

మిల్లర్లు ఈవిధంగా అధిక లాభాలతో అమ్మకం చేస్తుంటే, ప్రభుత్వం ప్రజల సహకారాన్ని కోరడంలో అర్థం ఏమన్నా ఉన్నదా? నిత్య జీవితంలో కావలసిన బియ్యం 56 నుండి 66 పైసలు (కిలో) అమ్మించడం, అందులోను వాడకానికి పనికి రానిసారకం అమ్మించటానికి ప్రభుత్వం పూనుకోవటం వలన, రైతులకు కానీ, ప్రజలకు గానీ ఏమైనా సదుపాయం కల్గించటం అవుతుందా? ఈ ధరల నిర్ణయం వలన అక్రమ పంపిణీ పద్ధతి వలన ఏదో ఒక వర్గం వారికి మాత్రమే లాభం చేకూర్చ తలపడినదో స్పష్టంగా వెల్లడించటం అవసరం.

ఈ మధ్య అనగా ఒక వారం రోజుల క్రింద మిల్లులలో అన్ని రకాల బియ్యాలను విడుదలను నిషేధిస్తూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. అయినా వీకటి బజారులో మామూలు బియ్యం రు. 56 లు (74 కిలోల బస్తా) సన్న రకాలు రు. 65 లు (74 కిలోల బస్తా) ధరతో బాహాటంగాఅమ్మకాలు సాగుతున్నాయి. యథేచ్ఛగా సాగుతున్న ఈ వ్యాపారం అదుపు చేసేందుకు అధికారులు శక్తి చూపటం గాని, కనీసం ఆ ప్రాంతాలకు తనిఖీకు రావటంగాని జరగటం లేదని ప్రజలు చెబుతున్నారు. దాని పై ఎందుకు చర్య తీసుకోలో ఎవరికి అర్థం కావటం లేదు. కృష్ణా జిల్లాలోనే బియ్యం గురించి ప్రజలు ఇన్ని బాధలు పడుతుంటే ఇతర కొరతజిల్లాల ప్రజల పరిస్థితులు ఎలా ఉండేది ఈ జిల్లాల వారికి ఇప్పుడిప్పుడే బోధపడుతున్నది.

అధికారుల నిర్లక్ష్యాలు

బందరులోని చౌకడిపోదారులు తమ ఇబ్బందులను తెలియజేస్తూ ఇప్పటివరకు 30 నుండి 40 వరకు వినతిపత్రాలు, విజ్ఞప్తులు అధికారులకు సంప్రదించటం ఇదివరలే జరిగింది. ఈ నెల (అక్టోబరు) లో కూడా అనేక విజ్ఞప్తులు పంపుకుంటే అధికారులు అవి తీసుకు వెళ్లినవారిని దండించటం, పత్రాలను త్రిప్పివేయటంలాంటివి జరుగుతున్నాయని, త్వరలో తమ డిపోలకు సరైన బియ్యం డిపో నిర్వహణ ఖర్చులకైనా గిట్టుబాటు అయ్యేటట్లు సరఫరా అధికారులు చేయాలని కోరుతూ తీర్మానించి అలా జరగనపుడు నాసిరకం బియ్యాల కోటాలను తిరుకొనేందుకు నిరాకరించాలన్న నిశ్చయం చేయనున్నట్లు తెలుస్తున్నది. మొత్తం మీద చెప్పాలంటే చౌకడిపోల ప్రజల కళ్లు తుడిచేందుకు, అధికారుల అసమర్థతకు చిహ్నంగా నిలిచి ఉన్నవనేది నేడు నడిచే అభిప్రాయం ఏర్పడింది. పోతే వెలిబుచ్చారు.

శ్రీ పిడుగు రామలింగయ్య

శాస్త్రీయంగా వ్యవసాయ అభివృద్ధి ఆవశ్యకత

ప్రాంతీయ పంచాయతీరాజ్ నిర్వాహకుల సమ్మేళనంలో మంత్రి శ్రీ బలరామిరెడ్డి వివరణ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, అక్టోబరు 26 ఆహారం విషయంలో స్వయం సమృద్ధిను సాధించేందుకు వ్యవసాయం పట్ల శాస్త్రీయ పద్ధతి ననుసరించడం అవసరం. ఇందుకు సాంకేతికాభివృద్ధిని సాధించడం, ఉత్పత్తిదారులకు ప్రోత్సాహాలను కల్పించడం, సరైన ప్రణాళికను రూపొందించుకోవడం ముఖ్యం. అని రాష్ట్రవ్యవసాయ శాఖామాత్యులు శ్రీ ఎ. బలరామిరెడ్డి అన్నారు.

నిన్న ఇక్కడ ప్రాంతీయ పంచాయతీరాజ నిర్వాహకుల సమ్మేళనంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు :

"ఇప్పుడు వ్యవసాయం శాస్త్రీయమైపోయింది. వ్యవసాయాభివృద్ధి జరుగనిదే ఇతర రంగాలలో అభివృద్ధి అసాధ్యం. అందే గాకుండా జాతీయ దాయాన్ని పెంచజాలము. ఈ వాస్తవాన్ని ప్రణాళికా సంఘం గ్రహించి అంగీకరించింది.

సమస్యల మెడుంగ్కాని వీటిని పరిష్కరించేందుకు, రైతులకు సలహాలిచ్చేందుకు వ్యవసాయ విస్తరణాధికారులకు అచరణాత్మకమైన పరిజ్ఞానంలేదు. అందుకే వారిని రైతులు గుర్తించడంలేదు. వారిని గౌరవించడముకూడా లేదు. వి. ఎల్. డబ్ల్యు. ఎ పరిస్థితికూడా యిదే.

వ్యవసాయం విషయంలో సిద్ధాంత సంబంధమైన పరిజ్ఞానముచాలదు. ఆచరణాత్మకమైన తీర్మానములు ప్రాముఖ్యత నిస్తున్నాము.

సమాజసిద్ధములైన ఎరువులను వేయకుండా రైతులు రసాయనికపు ఎరువులనే ఎక్కువగా వాడుతున్నందున భూసారం చెడిపోతున్నది. అధికారిత్వా తెల్సేఅంకెలకు వాస్తవికతకు పొంతనలేకుండా పోతున్నది.

ప్రతి బ్లాకు వ్యవసాయాభివృద్ధికి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని, దానికి ప్రాధాన్యతలన్నిని అధికారోత్పత్తిని పెంచాలి.

కార్పరేషన్‌కు కొత్త భవన నిర్మాణం

మరొక స్థలంకోసం యత్నం

హైదరాబాద్, అక్టోబర్ 27: కొన్ని చిక్కులవలన ఫూల్ బాగ్‌లో కార్పరేషన్‌కు కొత్తభవన నిర్మాణము కొనసాగేదని కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ నిన్న కార్పరేషన్ కౌన్సిల్‌కు తెలియజేశారు. సమావేశానికి మేయర్ శ్రీ యం. ఆర్. శ్యామారావు అధ్యక్షతవహించారు.

ఫూల్‌బాగ్‌లో గుడిసెలవాళ్ళ సమస్యపై జరిగినచర్చకు సమాధానమిస్తూ నూతన భవన నిర్మాణము విషయంలో కార్పరేషన్ తొందరపడుతూనే వున్నదనీ ఇందునిమిత్తము జిగీర్ల పరిసరాలనా కార్యాలయంవున్న భవనమును ఎక్కువఉన్న స్థలాలను సేకరించ దలచినట్లు శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు. ఫూల్ బాగ్‌లో భవననిర్మాణము ఖరారు గానందున గుడిసెలవారిని కదల్చడము వాంఛనీయంగాదని భావించినట్లు తెలియజేశారు. జంటనగరాల్లో 80 లక్షల ఖర్చుతో మురికివాడల నిర్మూలన కార్యక్రమమును అమలు జరుపనున్నట్లు ఆయన చెప్పారు.

అంతకుపూర్వము జరిగినచర్చలో శ్రీయుతులు యాదగిరి, శంకరరావు, నుల్తాన్ సలాయుద్దీన్ ఒవైసీ, అహ్మద్ హుస్సేన్, బొడ్డుమీర్ స్వామి, సయ్యద్‌లీ హమత్‌అలీ, యం. బాబూరావు పాల్గొన్నారు.

శ్రీ సంజీవయ్య

హైదరాబాదు, అక్టో. 26: కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నవంబర్ 5 వ తేదీన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తున్నారు. ఎ.ఐ.సి.సి. సమావేశానికి హాజరయ్యేందుకు నవంబరు 6 వ తేదీన విజయవాడమీదుగా గుంటూరుకు బయలు దేరతారు. గుంటూరునుంచి నవంబర్ 10 న హైదరాబాదుకు తిరిగి వచ్చి అదే రోజు రాత్రి ఢిల్లీకి బయలుదేరుతారు.

రొడేషియా ఆఫ్రికన్ 'చీఫ్'ల ప్రకటన

సాల్‌స్బరీ అక్టోబరు 26: రొడేషియా ఆఫ్రికన్ 'చీఫ్'ల ఇచ్చట సమావేశమై జాతి పరిపాలన క్రిందనే స్వాతంత్ర్యానికి తమ అనుకూల్యాన్ని ప్రకటించారు.

50 వేల ఇళ్ళుకూలి 35 మంది మృతి

బిజాపూర్ జిల్లాలో అతివృష్టి ఫలితం

బెంగుళూరు,అక్టో. 26: బిజాపూర్‌జిల్లాలో ఇదివరకెన్నడూ కని విని ఎఱుగనంతగావర్షాలు కురిసిన ఫలితంగా 50 వేల ఇళ్ళుకూలి 35 మంది చనిపోయారనీ, 2 లక్షలమంది నిర్వాశ్రయులైనారనీ, 7 వేల ఎకరాల వ్యవసాయపు భూమి దెబ్బతిన్నదని—ఆ జిల్లాలో పర్యటించి వచ్చిన మైసూరు విద్యామంత్రి శ్రీ కాంతి ముఖ్యమంత్రికి నివేదించారు.

జిల్లా ప్రధాన కేంద్రంలో వారం రోజులు 10 అడుగుల లోతు నీళ్ళుండినవట. (స్వ.వి.)

పెద్ద నగరాలలో చట్టరీత్యా రేషనింగ్

కాంగ్రెస్ కార్యవర్గం సుముఖత

న్యూఢిల్లీ, అక్టోబరు 26: పెద్ద నగరాలలో చట్టరీత్యా ఆహార రేషనింగ్ అమలు జరపటం అవసరమని ప్రభుత్వం భావిస్తే అదే చేయవచ్చునని కాంగ్రెస్ కార్యవర్గం నేడు సుముఖత వెల్లడించింది.

ఈ విషయమై కార్యవర్గం ఎట్టి నిర్ణయం ఇప్పుడు తీసుకొనక పోయిన, గుంటూరులో జరిగే అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో ఆహార పరిస్థితిపై వచ్చే అధికార తీర్మానంలో కార్యవర్గం అభిప్రాయం పొందువరకు బడుతుందని ప్రధాన కార్యదర్శి జి. రాజగోపాలన్ అన్నారు.

నేటి సమావేశంలో ఆహారమంత్రి సి. సుబ్రహ్మణ్యం ప్రస్తుతపరిస్థితిని సమీక్షించినట్లు తెలిసింది. చట్టబద్ధమైన రేషనింగ్ స్వభావ స్వరూపాల విషయమై ప్రభుత్వం, రేపు జాతీయాభివృద్ధి మండలి సమావేశం, ఎఐసిసి ముఖ్యమంత్రులతో జరిపిన సమావేశం దరిమిలా ఒక నిర్ణయానికి వస్తుందని కూడా ఆయన కార్యవర్గానికి తెలియచేశారట.

పెద్ద నగరాలలోనూ ఇతర బస్తీలలోనూ రేషనింగ్ పెట్టాలా, పెడితే ఏవిధంగా అనేదే ముఖ్యంగా నేడు చర్చించబడింది. శ్రీ రాజగోపాలన్ చెప్పినదానిని బట్టి పెద్ద నగరాలలో చట్టబద్ధమైన రేషనింగునూ, ఇతర బస్తీలలో జే ఫూ టీ రేషనింగునూ అవసరమైతే ప్రవేశ పెట్టటానికి కార్యవర్గం సుముఖత చూపింది. ప్రస్తుత క్లిష్టపరిస్థితికి మూలం పంపిణీ పద్ధతి వైఫల్యమేనని కూడా కార్యవర్గం అభిప్రాయపడింది.

ఆహార పరిస్థితిపై ముసాయిదా తీర్మానాన్ని కార్యవర్గం నవంబరు 7 న గుంటూరులో సమావేశమైనప్పుడు పరిశీలిస్తుందని శ్రీ రాజగోపాలన్ చెప్పారు.

కార్యవర్గం నేడు మళ్ళీ సమావేశమై అంతర్జాతీయ పరిస్థితిపై ముసాయిదా తీర్మానాన్ని, అధికార తీర్మానాలనూ పరిశీలించనున్నది.

కేంద్ర పార్లమెంటరీబోర్డు కూడా నేడు సమావేశమై బీహారులోని మూంఘీర్ పార్లమెంటరీ నియోజక స్థానం ఉప ఎన్నికలకూ అభ్యర్థులను ఎంచనున్నది. ఈ సమావేశానికి అధ్యక్షుడు కామరాజు, ప్రధాని లాల్‌బహదూర్ లతోపాటు పలువురు ముఖ్యమంత్రులు అహూతులుగా హాజరవుతారు.

గుంటూరు ఎ. ఐ. సి. సి. అజెండా

గుంటూరులో నవంబరు 7, 8, 9 తేదీలలో జరిగే అఖిలభారత కాంగ్రెస్‌సంఘ సమావేశానికి ఈ దిగువ అజెండాను కార్యవర్గం నేడు ఆమోదించింది: (1) ఆహార పరిస్థితిపై అధికార తీర్మానం మీదచర్చ. (2) అంతర్జాతీయ పరిస్థితిపై అధికార తీర్మానం మీద చర్చ. (3) అఖిలభారత కాంగ్రెస్‌సంఘ సభ్యత్వానికి అర్హతలను నిర్ణయించే నియమావళి సవరణపై చర్చ. (4) కాంగ్రెస్ నియమావళి క్రింద రూపొందిన నిబంధనల చర్చ. (5) అధికార తీర్మానాలు చర్చ.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మహిళాసభ

గుంటూరు సమావేశం ఏర్పాట్లు

హైదరాబాద్, అక్టోబరు 26 : గుంటూరులో నవంబరు 9 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరిగే మహిళా మహాసభ ఏర్పాట్లను చర్చించడానికిగాను 23 గుంటూరులో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మహిళాభాగ్ కార్యకర్తలు సమావేశ మయ్యారు. శ్రీమతి శాంతాబాయి యం. యల్. ఎ. అధ్యక్షతవహించారు. అనేకమంది కార్యకర్తలు సమావేశానికి వచ్చారు.

మహాసభకు కేంద్ర సమాచారశాఖమంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహిస్తారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రతినిధుల సమావేశములో ఉపన్యసిస్తారు.

ఈ మహాసభ సందర్భమున అఖిలభారత సంఘం ఒక ఏర్పాటుఅయింది. మహాసభకు వచ్చే ప్రతినిధులకన, భోజనాది సౌకర్యాలకు ఏర్పాటు జరుగుతున్నాయి. హైదరాబాద్ సికింద్రాబాద్‌లనుండి గుంటూరు వెళ్లదలచిన ప్రతినిధులు రానుపోను చార్జీలక్రింద మనిషికి రు 18 లు అక్టోబరు 30 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోగా ప్రదేశ్‌కాంగ్రెసు కార్యాలయంలో కట్టాలి. ప్రతినిధి రుసుములు (ప్రతినిధుల జాబితాలు 30 వ తేదీ మధ్యాహ్నానికల్లా పి. సి. సి. కార్యాలయానికి చేరాలి. 30 తేదీకల్లా రెజిస్ట్రేషన్ ఫీజులు అందక పోతే ప్రత్యేక బోగీర్యాట్లు చేయుటకు వీలు ఎడదనికూడా తెలియజేయబడింది.

లియోపాల్‌ఢిల్లీ, అక్టో. 26: కాంగోలో సమితి జరిపిస్తున్న కృషిని ప్రధాని శ్రీ పోంబే మెచ్చుకున్నారు.

దినఫలం

28-10-1964 బుధవారం తులా : ♎

[శక సం॥ 1886 కార్తికమాసం 6]

మేషం :

(అశ్వి, భర, కృ 1 పా)

ఈదినం వృత్తి వ్యాపారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తిలో మీరు ఎదురు చూచిన అవకాశం లభించే సూచనలు ఉన్నాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూల పరిణామాలు ఏర్పడవచ్చును. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృషభం :

(కృ 2,3,4 పా, రోహ, మృ 1, 2పా)

వృత్తి వ్యాపారాల్లో తీవ్రమైన పోటీని ఎదుర్కొన్న తరువాత విజయాన్ని సాధించడానికి అవకాశం ఉంది. బంధు మిత్రుల సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక వ్యవహారాలు మాత్రం అనుకూలంగా ఉండకపోవచ్చును. కృత్తికా నక్షత్ర జాతకులకు బాగా ఉంటుంది.

మిథునం :

(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3పా)

ముమ్మందు అర్థికంగా ప్రయోజనం ఉండే వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాంఘికంగా గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. మృగశిర నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

కర్కాటకం :

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

ఈదినం నిన్నటికంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన వార్తలను వింటారు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించడానికి అవకాశం ఉంది. పుష్యమీ నక్షత్రజాతకులకు మాత్రం అంత బాగా ఉండకపోవచ్చును.

సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈదినం వృత్తి వ్యాపారాల్లో ప్రయోజనంలేని వ్యయ ప్రయాసలకు గురి కాగలరు. ఆర్థిక వ్యవహారాల్లో ఒడుదుడుకులు రావచ్చును. ఆధ్యాత్మిక చింతన, సజ్జన సాంగత్యం లభిస్తాయి. పుబ్బ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా ఉండడం అవసరం.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకే చేసిన ప్రయత్నాలు ఈదినం ఫలించవచ్చును. సహవాసముతో కూడిన వ్యవహారాలు కూడా అనుకూలించవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో వ్యయం పెరిగినా మొత్తంమీద సంతృప్తికరంగా ఉంటుంది. హస్త నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

(చిత్త 3,4పా, స్వాతి, విశా 1,2,3పా)

ఈదినం ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన పరిణామాలు కలగవచ్చును. ప్రయాణాలవల్ల అంతగా ప్రయోజనం ఉండదు. సాంఘిక వ్యవహారాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. విశాఖ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృశ్చికం :

(విశా 4 పా, అనూ, జ్యే)

వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు ఏర్పడిన తొలగిపోవడంవలన మానసికంగా అభివృద్ధి లభిస్తుంది. భాగస్వాములతో వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆలంకార వస్తువులు కొంటారు. అనూరాధా నక్షత్ర జాతకులకు అంత బాగా ఉండకపోవచ్చును.

ధనుస్సు :

(మూల, పూ షా, ఉషా 1 పా)

ఈదినం వృత్తి వ్యాపారాల్లో అదాయం మామూలుగాఉన్నా అందోళనమాత్రం అధికంగా ఉంటుంది. భాగస్వాములతో వ్యక్తిభేదాభిప్రాయాలు రావచ్చును. నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు మిక్కిలి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం :

(ఉష 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

ఈదినం వృత్తి వ్యాపారాలు ఒడుదుడుకులు లేకుండా జరిగిపోతాయి. కొంతమంది వ్యక్తుల మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది

కుంభం :

(ధని 3, 4 పా, శత పూభా 1, 2 3 పా)

వృత్తి వ్యాపారాల్లో మాట పట్టింపులు రావడంవలన మీ కార్యక్రమాల్లో మార్పులు చేయవచ్చును. రావలసిన డబ్బు సమయానికి అందదు. కుటుంబ వ్యవహారాలు కూడా అంత బాగా ఉండవు ఆరోగ్య విషయంలో జాగ్రత్త. అవసరం శతభిష నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉండదు.

మీనం :

(పూభా 4 పా, ఉభా, రేవ)

ఈదినం నిన్నటికంటే బాగా

అణ్వస్త్ర రక్షణ కవచం భారత్‌కు అక్కర్లేదు

చవాన్ స్పష్టీకరణ : అణ్వస్త్రాల ఉత్పత్తికికూడా

పూనుకోదు : శాంతిస్థాపనే లక్ష్యం

అహమ్మద్ నగర్, అక్టో. 26 : శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీ కెనెడీ, మృతి పట్టింగాను, శ్రీ క్రుశ్చేవ్ నిష్క్రమణవల్లను, ప్రపంచశాంతి అవకాశాలు కొద్దిగా దెబ్బతిన్నవి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ గురువారాత్రి పురపాలకులు సమ్మానానికి సమాధానమిస్తూ సూచించారు. భారత్ మాత్రం నిరాయుధీకరణకు, అణ్వస్త్రవర్షల నిషేధానికి ప్రయత్నాలు చేస్తూవుండాలని చెప్పారు.

"శ్రీ నెహ్రూ విధానాలను ఇక్కడకంటే పాశ్చాత్యరాజ్యాలు, రష్యా, బాగా ఆకళింపు చేసుకున్నవి. ఎందుకంటే ఈ దేశాలు యుద్ధపు భయాలను కళ్లారా చూశాయి. మనకు ఆ అనుభవం లేదు."

"నిరాయుధీకరణను విమర్శించే వారిలో చాలామంది అధునిక యుద్ధ దుష్ఫలితాలను గుర్తించినట్టు లేదు వెనుకటి యుద్ధాలతో ఐదు ఆగ్రరాజ్యాలు కలిసి కలిగివుండిన నిర్వంసకశక్తి నిమించినశక్తి ఒక్క ఉదజనిబాంబుకి వున్నది ఈ పరిస్థితులలో స్వప్రయోజన దృష్ట్యా చే గాక మానవత్వ దృష్ట్యాకూడా శాంతి అవసరం."

చైనా పార్యదృష్ట్యా ఇప్పుడు చాలామంది భారత్‌కూడా అణ్వస్త్ర పోటీలో చేరాలని, లేదా ఇతర దేశాల "అణ్వస్త్ర కవచ రక్షణ మ పొందాలని కోరుతున్నారు. ఈ రెండూ కూడా మంచివని కాదు. భారత్ ఏ పని చేయబోదు మనకు సామర్థ్యంవున్నా అణ్వస్త్రాలను నిర్మించం ప్రపంచ శాంతే మన ధ్యేయం"

'భారత రక్షణ పథక నిర్మాతలు చైనా అణ్వస్త్ర పరీక్ష ఏ గమనించే వున్నారు."

భారతదేశం గనుక అణ్వస్త్ర ఉత్పత్తికి సంబంధించిన పోటీలోపడిపోతే విబంధ విధానం అంతమైపోతుంది. యుద్ధం వస్తుంది. ప్రపంచం నాశనమౌతుంది" అని శ్రీ చవన్ విశదం చేశారు

చైనా అణ్వస్త్రపరీక్షచేసి ప్రపంచ విమర్శకు గురిఅయినదని, భారతదేశం మన్నింపబడుతున్నదని చెప్పారు.

అణ్వస్త్రశక్తికంటే, యుద్ధం రాకుండా చేయడానికి ప్రపంచ ప్రజాభిప్రాయం ఎక్కువ అవిరోధం కాగలదని తాము అశిస్తున్నటు శ్రీ చవాన్ పేర్కొన్నారు.

తిరుపతిలో ఆహార పరిస్థితి అధ్వాన్నం

10 డిపోలు పెట్టాలని నిర్ణయం

తిరుపతి అక్టో. 25: తిరుపతిలో ఆహార పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. అనేక మంది ఉద్యోగులు బియ్యం తెచ్చుకునేందుకు శలవు పెట్టారు కాని లాభంలేకపోయింది. ప్రజలలో యాందోళనలు ఎక్కువైనాయి.

స్థానిక వర్తకులు కొందరు చెల్లని పర్మిట్లపై బియ్యం తెప్పించి చాలా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు ఈ విషయం తమకు తెలియదని జిల్లా అధికారులు అంటున్నారు.

నిన్న ప్రజలు ఒక వర్తకుడిపైకి గుంపుగా వెళ్లి గొడవచేశారు. ఈగాలో జిల్లాసప్లై ఆఫీసరు కూడా వెళ్లారు. అతనివద్ద 201 బస్తాలు బియ్యం స్వాధీనం చేసుకుని పర్మిట్ లేకుండా బియ్యం తెచ్చే లారీలపై నిఘా పెట్టారు పత్రికా విలేకరులు, ఆహారమంత్రి శ్రీ బలరామి రెడ్డిని కలుసుకొనివారికి పరిస్థితి వివరించారు వర్తకులవద్ద నిల్వలన్నీ స్వాధీనం చేసుకో వలసిందని జిల్లా సప్లై అధికారిని మంత్రి ఆదేశించారు. ఆ ప్రకారం పట్టణంలో 1553బస్తాల నిల్వలను స్వాధీనంచేసుకున్నారు. జిల్లా కలెక్టరు, జిల్లా సప్లై అధికారులు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి నరసింగారావు జిల్లా హెల్ ఎల్ సహకార సంఘ అధ్యక్షులు చెరంగట్టరాయ నాయుడు, మంత్రి బలరామి రెడ్డి పరిస్థితి చర్చించి, రెండేసి వారాలకు ఒక్కొక్క డిపో చొప్పున 10 డిపోల ఏర్పాటు చెయాలని బియ్యంగోదాము చక్కెర కంట్రోలు ధరకు ఎప్లై చేయాలని నిశ్చయించారు.

సింహళ ప్రధానికి ఉపరాష్ట్రపతి విందు

న్యూఢిల్లీ అక్టో 26: ఉప రాష్ట్రపతి డా జాకిర్ హుస్సేన్, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే గౌరవార్థం ఈ మధ్యాహ్నం విందు ఇచ్చారు.

అధికదేశాల ప్రతినిధివర్గాల సభ్యులు కూడా విందుకు హాజరయ్యారు.

సంగ్రహ వార్తలు

మద్రాసులో జరుగుతున్న ఎఫ్. యు. సి ఫుట్‌బాల్ టోర్నమెంటులో శుక్రవారంనాడు ఇంటర్‌గ్రిల్ కోవ్ ఫ్యాక్టరీటీము (సికంద్రాబాదు) బెంగుళూరు జట్టు ఇండియన్ ఆయిల్ ఇండస్ట్రీస్‌ను 5—1 గోలులతో వోడించింది.

భారతదేశంలోని పేర్పేరు సర్కసు కంపెనీలు కలిసి ఒక బృందాన్ని 1967 లో జపాన్‌లో ప్రజ్ఞా ప్రదర్శనకు పంపగలదని హైదరాబాద్‌లో రేయాన్ సర్కసుకు చెందిన శ్రీ రామన్ శుక్రవారంనాడు తెలియజేశారు.

1965 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత నెహ్రూ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంటుకు రైల్ ఇంజనీరింగ్ సెంట్రల్ వర్క్స్ (హైదరాబాద్) స్ట్రైకింగ్ కోచ్ శ్రీ హెచ్. నరసింగ్ నెయ్యి రూపాయల ట్రాఫీ ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ వార్త.

ఎవరెస్టు దగ్గర విమానాశ్రయం

ఇంకో నెలలో పూర్తి

లండన్, అక్టోబరు 26: ఎవరెస్టు శిఖరానికి 10 మైళ్లదూరంలో ఒక చిన్న విమానాశ్రయాన్ని ఈ మాసాంతంలోగా పూర్తి చేయడానికి సంకల్పించారని ఆక్లాండ్ నుంచి (న్యూజిలాండ్) వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆ ప్రాంతంలో ఇదే మొదటి విమానాశ్రయం. 19600 అడుగుల ఎత్తున నిర్మించబడుతున్నది.- 1400 అడుగుల పొడుగు వుంటుంది.

ఈ విమానాశ్రయం ఖుంజంగ్‌కు సమీపంలో వున్న ఎక్కువద్ద నిర్మిస్తున్నారు. ఇందులో న్యూజిలాండు బ్రిటన్, అమెరికా, భారత్ పేపర్లకు చెందిన 15 మంది పర్వతారోహకులు తోడ్పడుతున్నారు.

కంబోడియా గ్రామంపై ఇంకో దాడి

వాంపెన్, అక్టోబర్ 26: కంబోడియా సరిహద్దుల్లో ఆన్‌బాంగ్ కెన్ అనే గ్రామంపై దక్షిణ వియత్నాం విమానాలు 24 వ తేదీ నాడు ఇంకో దాడిచేసినట్లు కంబోడియా ప్రభుత్వం ప్రకటించింది.

కంబోడియా తూర్పురాష్ట్రం మండోల్ కిరిలో 'డాక్‌డం' అనేచోటవున్న పైనిక చౌకీపై అమెరికా—దక్షిణ వియత్నాం సైన్యాల సమిష్టిగా విమానదాడులు చేసినట్లుగూడా కంబోడియా ఆరోపించింది.

రెండు శత్రువిమానాలను తాము పడకొట్టినట్లుగూడా కంబోడియా ప్రకటన తెలుపుతున్నది.

రాజధానిలో తిను బండారాల ధరలు

పెసరట్టు 40 పైసలు

హైదరాబాద్, అక్టో. 24: పంట నగరాల్లోని చాలా దక్షిణాది హోటళ్లు తినుబండారాల ధరలను హెచ్చించారు.

20 పైసలకు అమ్మే ఉప్మాను 25 పైసలకు అమ్ముతున్నారు.వూతప్పం, పెసరట్టు మసాలాదోసెల వెలను 40 పైసలు, వూరీ ఖరీదును 30 పైసలకు హెచ్చించారు.

వంట నూనెలు, తృణధాన్యాలు, వప్పుం ధరలు బియ్యం ధరలు పెరిగినందున ధరలను హెచ్చించినట్లు తెలుస్తోంది.

ఇదే విధంగా మాంసాహారం ఖరీదును ప్లేటుకు 10 పైసలు హెచ్చించారు.

పి. వి. జి. రాజు ఆరోగ్యం: బీహార్ గవర్నర్ పరామర్శ

హైదరాబాదు, అక్టోబర్ 26 : బీహారు గవర్నరు శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ నిన్న రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును వారి నివాసంవద్ద చూశారు. శ్రీ రాజు ఆరోగ్యం మెరుగవుతున్నది.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, అక్టో. 24: బీహారు గవర్నరు శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ సతీసమేతముగా వచ్చి రాజభవన్‌లో దిగారు. న్యా. పి. చంద్రారెడ్డి, శ్రీమతిచంద్రారెడ్డి గవర్నరును, శ్రీమతి పద్మమ్మ తాను పిల్లలను, కలుసుకున్నారు.

23 నుంచి సత్యాగ్రహం

కటక్, అక్టోబరు 26: ఛత్రటి కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థులు సత్యాగ్రహం చేసి, దాదాపు 53 మంది ఇంతవరకు అరెస్టు అయినారు. ఈ సత్యాగ్రహం అక్టోబరు 23 వ ప్రారంభింపబడింది.

భారత సమాచారశాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, అక్టోబర్ 20-న పారిస్ దర్శించినప్పుడు ఫ్రెంచి సమాచారశాఖ కార్యాలయంవద్ద సమాచారశాఖామంత్రి ఎమ్. అలైస్ పెరిఫిట్‌తో గోష్ఠి జరిపినప్పటి చిత్రం. (యు. పి. ఐ.)

నిర్ణయించిన ధరలకుమించి అమ్మే వర్తకులపై కఠిన చర్య

రాష్ట్రప్రభుత్వాలకు ప్రధానమంత్రి హెచ్చరిక: ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సభ ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 26 :

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా ఎక్కువ ధరలకు ఆహార ధాన్యాలు విక్రయించే వర్తకులను అప్పటికప్పుడు విచారించి శిక్షించాలని ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి రాష్ట్రప్రభుత్వాలను హెచ్చరించారు.

ఇవాళ రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆహారమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ,దోషులైనవర్తకులను త్వరగా, కఠినంగా శిక్షించాలని కూడా ప్రధానమంత్రి కోరారు.

వచ్చే సంవత్సరానికి ఆహారవిధానం విషయంలో ముఖ్యమైన నిర్ణయాలు చేసేందుకు ఈ ఉదయం ఈసమావేశం ప్రారంభమైంది. నాలుగు గంటలసేపు చర్చించిన తరువాత మధ్యాహ్నానికి వాయిదాపడింది. ప్రధానమంత్రి ప్రారంభోపన్యాసం చేసి పతరువాత కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

ఆహారధాన్యాలకు మరీ ఒత్తిడి ఉండే ప్రాంతాలను-అంటే రాష్ట్ర రాజధాని నగరాలు, కేరళరాష్ట్రం మొదలైనవాటిని కేటాయింపుగావేసి, అక్కడ ఒకరకమైన రేషనింగ్ ఏర్పాటుచేయాలని, ఝా కమిటీవేసిన సిఫార్సు విషయమై ఈ సమావేశంలో నిర్ణయం చేస్తారు. ఇటీవల ప్రకటించిన ధరల సంగతికూడా చర్చకు వస్తుంది.

"ముందు బొంబాయి కలకత్తాలలో ఆహార ధాన్యాలపై పూర్తిగా కంట్రోలు, రేషనింగ్ తప్పనిసరి అని, ఇప్పుడు కలకత్తాలో ఆహార ధాన్యాల పంపిణీపై ఇంచుమించు కంట్రోలు ఉన్నది. దానిని పూర్తి కంట్రోలు క్రింద మార్చాలి. అలాగే బొంబాయిలోకూడా చేయాలి. ఆ తరువాత 10 లక్షలకు మించి జనాభాఉన్న నగరాలలో కంట్రోలు రేషనింగ్ పెట్టే విషయం ఆలోచించవచ్చు" అని ప్రధానమంత్రి అన్నారు.

ఢిల్లీకి ముఖ్యమంత్రి ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 26 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గత రాత్రి విమానంలో ఢిల్లీ వెళ్లారు. నేడు అక్కడ జరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొంటారు. రేపు, ఎల్లుండి జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశానికికూడా హాజరవుతారు. 29 వ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిని కలుసుకుంటారు. వరదనిరోధ పథకాలకు కేంద్ర సహాయంగురించి చర్చిస్తారు. బహుశః ఈ విషయమై ప్రధాని శ్రీ శాస్త్రినికూడా కలుసుకుని మాట్లాడవచ్చు.

అర్థిక సహాయం వివరాలనుగురించి పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావుతో ముఖ్యమంత్రి నిన్న ఇక్కడ మాట్లాడారు. 30 వ తేదీన ముఖ్యమంత్రి తిరిగి వస్తారు.

ఆహార ధాన్యాల ధరల నిర్ణయం

రైతులను సంప్రతించాలని కర్షక సమాజం సూచన

భువనేశ్వర్, అక్టోబర్ 26: ఆహార ధాన్యాల ధరలు నిజంగా రైతులకు లాభదాయకంగా వుండాలంటే వాటిని రైతులతో సంప్రతించి నిర్ణయించాలని అఖిల భారత కర్షక సమాజం ప్రభుత్వాన్ని కోరింది.

రైతులకు లాభదాయకంగా, ప్రోత్సాహకరంగా ధరలు వుంటేనే ఆహారోత్పత్తి అధికమవుతుందనేది ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించటం ప్రశంసనీయమనీఅయితే ప్రస్తుతం నిర్ణయించిన ధరలుపైన పేర్కొన్నవాటిలో ఏ రకంకింద్దికీ రాదని ఈ సమాజం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు

సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 : వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెట్టాలని, ఆ పనిచేసినప్పుడే ఆహారసమస్య పరిష్కారం అవుతుందని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇచ్చట ఒకగోష్ఠిని ప్రారంభిస్తూ అన్నారు.

భారతదేశంలో రైతులు మితవాదులు, పాత అవారాలను వదలలేనివారు అని, అందువల్ల వారికి ఈ కొత్తపద్ధతులను చేర్చడం అవసరమని అన్నారు.

ప్రజల ఆహారవిధానాలలో మార్పురావలసి వున్నదని, చేపలు, పళ్లు, పాలు మొదలైన వాటిని కూడా ఎక్కువగా వాడాలని ఆయన సూచించారు.

గగన్‌పహాడ్ వద్ద ఉద్రిక్త పరిస్థితి

రెండువర్గాల కలహం: రాజీకి అధికారుల కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 25 : పంజాబ్ నమీపానగల గగన్‌పహాడ్ ప్రాంతంలో రెండు వర్గాలకు జరిగిన తగాదాలు మూలంగా పరిస్థితి ఉద్రిక్తంగా వున్నది. ఈనెల 15 వ ఉభయవర్గాలు దొమ్మికి దిగగా 9 మంది గాయపడ్డారు. అధికారులువెళ్లి పరిస్థితి సదుపులోకి తెచ్చారు.

కాని 22 రాత్రి మళ్లీ పరిస్థితి విషమించింది. సబ్‌ఇన్‌స్పెక్టరు కొందరు పోలీసులతో వెళ్లగా హరిజనులు వారిపై దాడి చేశారు. 4 గురు పోలీసులు గాయపడ్డారు. సూపరింటెండెంటు, డిప్యూటీ సూపరింటెండెంటువెళ్లి ఇద్దరు హరిజనులను అరెస్టు చేశారు. కాని వారిని మేజిస్ట్రీటు జామీనుపై విడుదలచేశారు. పరిస్థితి ఉద్రిక్తంగావున్నట్లు వార్త అందింది. డి. ఐ. జి. శ్రీ విక్టర్ ఉభయవర్గాలకు రాజీ చేసేందుకు అక్కడకు వెడతారని తెలిసింది.

వేద పండితులకు సత్కారం

300 మందికి వార్షికాలు

మచిలీపట్నం, అక్టోబరు 25 : మచిలీపట్నం వేద విజ్ఞాన పరిషత్తు క్రింద ఆదివారంనాడు సుమారు 300 మంది వేద పండితులకు వార్షికాలిచ్చి సత్కరించింది. తూర్పు గోదావరిజిల్లాకు చెందిన ప్రముఖ వేద పండితుడు శ్రీ బులుసు అప్పన్నశాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో మొత్తం రు. 2,500 పండితులకు బహూకరించబడ్డది. శ్రీ బి. విశ్వనాథశాస్త్రి వార్షిక నివేదిక చదివారు.

ఇంకా ఇక్కడి శ్రీ సాంగవేద పాఠశాల, వైదిక ధర్మ ప్రవర్తకసంఘము గూడా ఈ వేద పండితులకు వార్షికాలిచ్చి సత్కరించాయి.

ఖార్టూమ్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

ఇప్పటికి 8 మంది మృతి; పలువురికి గాయాలు: నగరంలో సాయుధ సైనికుల గస్తీ

ఖార్టూమ్ (సూడాన్) అక్టోబరు 25: నిన్నటిరాత్రి ఇక్కడ కొత్తగా జరిగిన ప్రదర్శనలలో ముగ్గురు మరణించారు. నగర వీధులలో టాంకులు, సైనికదళాలు గస్తీ తిరుగుతున్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది.

వందలాదిజనం అరెస్టు చేయబడ్డారని తెలుస్తోంది. చాలామంది క్షతగాత్రులను ఆస్పత్రులలో చేర్చారు.

మామూలుప్రకారం పవిపాటలు మానుకుంటూ, శాంతి భద్రతలను కాపాడటంలో రక్షణ దళాలకు తోడ్పడవలసిందని అధ్యక్షుడు శ్రీ రహీమ్ అబేద్ ప్రజలకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఈ ప్రదర్శనలు జరిగాయి. నగరంలో సాయంత్రం 7 గంటలనుంచి ఉదయం 5 గంటలవరకూ కర్ఫ్యూ విధించబడింది.

గత నాలుగురోజులుగా ఇక్కడ జరుగుతున్న ప్రదర్శనలలో ఇంతవరకూ ఎనిమిదిమంది మరణించారు.

"సైనిక పాలనను అంతమొందించి, విధ్వంసక చర్యలను నిల్చివేయాలం"టూ వ్యాయశాఖ అధికారులు, పత్రికలవారు, తదితర సంస్థలవారు విజ్ఞప్తిచేసిన దరిమిలా కొత్తగా ఈ ప్రదర్శనలు జరిగాయి.

పెక్కు ప్రభుత్వకార్యాలయాలలో సిబ్బంది వేరు. ఆస్పత్రులలో డాక్టర్లువేరు. ప్రమాదకరస్థితిలో ఉన్నవారినితప్ప, మిగతా రోగులను ఇళ్లకు పంపివేస్తున్నారు.

పటణాలలో రేషనింగ్ ఆవశ్యకత

మండలి సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 24 : నాలుగవ ప్రణాళికా కాలంలోనే "ప్రజలందరికీ ఒక కనీస ప్రమాణంలో ఆహార ధాన్యాలను సరఫరా చేయమన్నట్లు "ప్రభుత్వం హామీ ఇవ్వాలని అస్సోచామ్ ఎకనామిక్ రీసర్చి జాతీయ మండలి నేడు సమర్పించిన ఒక పత్రం సూచించింది.

అన్నిరకాల వాడకం వస్తువుల విషయంలోనూ కనీస జాతీయప్రమాణాన్ని సాధించేందుకు ఇది ప్రథమదశ కావాలని మండలి పేర్కొన్నది.

50 వేలు, అంతకు పైబడిన జనాభా గల అన్ని పట్టణాలలోను రేషనింగ్ ప్రవేశపెట్టటం అవసరమనీ, గ్రామీణులకు వనులు చూపేందుకు రొక్కరూపంలోను,ధాన్యరూపంలోను దమ్మకమైన ఆదాయం లభించ జేసేందుకు గ్రామ సీమలలో పబ్లిక్ వర్క్సు ప్రారంభించాలని మండలి సూచించింది.

ఈ చర్యలు తీసుకోనిదే ప్రణాళిక సంఘం లక్ష్యాలు నిర్ణీత వ్యవధిలో నెరవేరవని మండలి డైరెక్టర్ జనరల్ డా. సి.ఎన్.లోక నాథన్ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియ జేశారు.

ప్రభుత్వ మద్దతుతో ధాన్యపు దుకాణాలు

పునరుద్ధరణకు రైల్వే సమాఖ్య ఉద్యోగుల కోర్కె

న్యూఢిల్లీ, అక్టోబరు 24 : అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య వార్షిక మహాసభకు హాజరు కావటానికి ఇక్కడికి వచ్చిన దాదాపు పదివేలమంది రైల్వే ఉద్యోగులు తమ కోర్కెలకు మద్దతుగా నినాదాలు చేస్తూ, రైల్వేశాఖ కార్యాలయం 'రైల్ భవన్' ముందు ప్రదర్శనలు జరిపారు.

ప్రభుత్వ సహాయంతో పనిచేసే ధాన్యపు దుకాణాల పద్ధతిని పునరుద్ధరించాలనీ, 1960 నాటి సమ్మె సందర్భంలో తొలగించిన వారిని తిరిగి పనిలోకి తీసుకోవాలనీ రైల్వేలను స్వతంత్ర ప్రతిపత్తిగల ఒక కార్పొరేషన్ నిర్వహించాలనీ వీరు కోరారు.

సమాఖ్య అధ్యక్షులు రాలు ఎమ్‌పి మట్టిదెన్‌కారా, కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారెస్ ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

ఎయిర్‌లైన్స్ సంస్థ కొత్త అధ్యక్షుడు

వి. శంకర్ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 26 : ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడుగా శ్రీ వి. శంకర్‌ను నియమించినట్లు కేంద్రప్రభుత్వం నేడు ప్రకటించింది.

కొంతకాలంక్రితం జ పదవికి రాజీనామా చేసిన శ్రీ సతీష్‌చంద్రస్థానే ఈ నియామకం జరిగింది.

శ్రీ శంకర్ ఇకమీదటకూడా పౌర విమాన శాఖ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

ముగ్గురు వర్తకుల అరెస్టు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 26 : ఆహార ధాన్యాలను అధిధరలకు అమ్మిన నేరానికి ముగ్గురు వర్తకులను ఇన్‌స్పెక్టరు శ్రీ పద్మారావు మొన్న అరెస్టుచేశారు.

అమీర్ ఆలం మండీలోవున్న హాసన్ అలీ కంపెనీ యజమాని హాసన్ అలీ బియ్యాన్ని కిలో 48 పైసలు రూపాయకుఅమ్మాడు. సయ్యద్ బిన్‌సాలే బంగారు తీగెలు బియ్యాన్ని కిలో 75 పైసలు 94 పైసలకు అమ్మాడు. పైగా ఈబియ్యంఅమ్మకానికిఅనుమతి పర్మిట్ లేదు. ముక్తార్ అలీ కురేషి చక్కెరను కిలో రు. 2 లకు అమ్మాడు. ధరలబోర్డు దుకాణంవద్ద వుంచలేదు.

మొజాంబిక్‌లో 20మంది పోర్చుగీసు పోలీసుల వధ

దార్—ఎస్—సలాం, అక్టోబర్ 25 :— మొజాంబిక్‌లో నెల్రాన్స్‌కరేరం (ప్రారంభించిన దినము) పోరాటంలో శుక్రవారంనాటి వరకు 20 మంది పోర్చుగీసు పోలీసులు హతులైనారు. ఒనేడు మంది గాయపడ్డారు. ముగ్గురు విప్లవకారులు చనిపోయారు. 7 గురు గాయపడ్డారు.

టాంగనికా—జాంజిబార్ రిపబ్లిక్ సార్వభౌమాధికారానికి ఏమాత్రం భంగం కలగించినా తీవ్ర పరిణామం తప్పదని ఉపాధ్యక్షుడు శ్రీ రషీద్‌బవా నిన్న ఒక హెచ్చరికచేశారు.

తెయిరో సభలో భారత ప్రధాని పాత్ర

లండన్, అక్టోబర్ 26 : తెయిరోలో జరిగిన వివాదరహితాంశాలపై భారత ప్రధాని శ్రీ శాస్త్రి, బారత ప్రతినిధి శ్రీ ముదలియార్ ఇచ్చిన సలహాను సంతోషంగా మాటాడిన తుర్కిదేశపు వారిని ఉటంకిస్తూ పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ యూసఫ్ దాదూ వ్యక్తంచేశారు.

చైనా సమస్య: వాకర్ వైఖరి

వాషింగ్టన్‌తో మంతనాలకు బ్రిటిష్ విదేశాంగమంత్రి రాక

వాషింగ్టన్, అక్టోబరు 26: బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ గోర్డన్ వాకర్ నిన్న ఇచ్చటకు వచ్చారు. పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చైనాను ప్రపంచ ప్రజాభిప్రాయానికి గురిచేయడం ముఖ్యమని అన్నారు.

శ్రీ వాకర్ ఇచ్చట అమెరికా ప్రభుత్వనాయకులతో మంతనాలు జరుపుతారు. అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌తోకూడా మాట్లాడతారు.

చైనా అణ్వస్త్రాన్ని పరీక్ష చేసింది గనుక సమితిలో చైనాకు ప్రవేశంవిషయంలో మీవైఖరి మారిందా అని విలేఖరులు ఆయన్ను ప్రశ్నించారు.

అందుకు ఆయన 'మారలేదు' అని సమాధానం చెప్పారు.

విశాఖకు బర్మా కాందిశీకులు

1337 మంది రాక

విశాఖపట్నం, అక్టోబర్ 26 : బర్మా నుండి 1337 మంది కాందిశీకులు "ఎస్. ఎస్ ఖుస్లామి" అనే నౌకలో గత శుక్రవారం యిక్కడికి వచ్చారు.

ఈ వచ్చినవారిలో లారిని స్థానిక పిచ్చాసుపత్రిలో చేర్చారు. బర్మాలోని సుదూర ప్రాంతాలలో భూకంపం రాకుండా ఆగకుండా వుండిపోయిందట. అందుచేత ఈనెలకి దరిలో మరితెడి పిచ్చిపట్టిందట.

ఆరు ఆధునిక బియ్యం మిల్లులు

తాడేపల్లిగూడెంలో ఒకటి ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టో. 25: కేంద్ర వ్యవసాయం కృషి జరుగుతున్న ప్రాంతాలలో ఏర్పాటు చేయదలచిన ఆరు ఆధునిక బియ్యం మిల్లులలో నాలుగు సహకార సంఘములో ఉండగలవని తెలుస్తోంది.

దీనిని తాడేపల్లిగూడెం (ఆంధ్ర) రాయపూర్ (మధ్య ప్రదేశ్) తిరువారూరు(మద్రాస్ హాయ్యా(మైసూర్) లలో ఏర్పాటు చేస్తారు.

మిగిలిన రెండు మిల్లులలో బర్డ్వాన్(పశ్చిమ బెంగాల్) సోహా (బీహారు) లో ఉంటాయి. 1965 జనవరి ఆఖరుకు బసాల్, పశ్చిమ జర్మనీ నుండి ఆర్డరు చేసిన యంత్రాలు చేరేటప్పటికి సహకార మిల్లులకు ఘనాలు సిద్ధము కాగలవు.

రష్యాలో అధికపంట

మాస్కో, అక్టోబర్ 24 శ్రీ క్రుశ్చేవ్ ముందే ఎంచినట్లు సోవియట్ రష్యాలో ఈ సంవత్సరం పంట పుష్కలంగా పండినదనడానికి బదులు సోవియట్ ప్రభుత్వం మీడియా మిత్రులు ప్రకటించింది.

రష్యన్ టెలిపి. ఇజుస్తా దినపత్రిక 3,3 00,000 టన్నుల ధాన్యం పండినట్లు ప్రభుత్వ వార్తాసంస్థ "టాస్ స్థియా" ప్రకటించింది.

తూర్పుపాకిస్తాన్ కాందిశీకులు కొందరు కోయంబత్తూరు రిబిరాన్ని వదలి మద్రాసుకు వచ్చేశారు. ఏదో లైర్లో ఉర్తరదికి వెళ్లేందుకు గాను వారిలో కొందరు సెంట్రల్ స్టేషన్‌లో వేచివున్న దృశ్యమిది.



రాష్ట్రంలోని విద్యావిధానాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శుక్రవారంనాడు సచివాలయంలో ప్రముఖ విద్యావేత్తల-మహానభ ఏర్పాటుచేశారు. విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, ప్రముఖ విద్యావేత్తలు, శాసనసభ ప్రతిపక్షాల నాయకులు దీనికి హాజరైనారు.

రాష్ట్రవార్తలు

కల్నల్ డి. ఎస్. రాజు షష్టిపూర్తి ఉత్సవం

రాజమండ్రిలో ఏర్పాటు

రాజమండ్రి, అక్టోబరు 27: రాష్ట్ర సహకార మంత్రి శ్రీ తోట రామస్వామి అధ్యక్షతను, మున్సిపల్ రిపాదారీ బంగళాలో సమావేశమైన జిల్లా ప్రముఖులు భారతప్రభుత్వ రక్షణ శాఖ ఉప మంత్రి కల్నల్ డాక్టర్ దాట్ల సత్యనారాయణ రాజు షష్టిపూర్త్యుత్సవాలు డిశంబరు నెలాఖరుకు ఇక్కడ భారీ ఎత్తున జరపాలని నిర్ణయించారు. రు. 4 లక్షలు వసూలు చేసి కల్నల్ రాజును ఘనంగా సత్కరించాలని ఆశ వెలిబుచ్చారు. మంత్రి శ్రీ తోట రామస్వామి గౌరవాధ్యక్షులుగాను — జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణరావు (అధ్యక్షులు)— శ్రీ రాజాసాగి సీతారామరాజు (విశాఖ జిల్లా పరిషత్తు అధ్యక్షులు) శ్రీ దంటు భాస్కరరావు (శాసన సభ్యులు) శ్రీ వేగేశన కనకదుర్గా వెంకటసత్యనారాయణ రాజు (పశ్చిమ జిల్లా పరిషదధ్యక్షులు), శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ (శాసన సభ్యులు) శ్రీ రుద్రరాజరామలింగరాజు (శాసన మండలి సభ్యులు) ఉపాధ్యక్షులుగానూ — శ్రీ యుతులు వర్ల అప్పయ్య శాస్త్రి, (కాకినాడ) శ్రీ సలుమూరి పోతరాజు (రాజమండ్రి—వ్యవహార్త కార్యదర్శి), శ్రీ సి. హెచ్ హరిబాబు, శ్రీ దాట్ల బంగారమరాజు (లోకసభ సభ్యులు) కార్యదర్శులుగానూ— శ్రీ తమ్మిరు బుల్లయ్య కోశాధిపతిగాను మరి 40 మంది శాసన సభ్యులు రెండు జిల్లా ప్రముఖులూ సభ్యులుగానూ సంఘం ఎన్నికైనది.

శ్రీ రుద్రరాజు రామలింగరాజు సోదరులు శ్రీ దంటుభాస్కరరావు శ్రీ ఉండవల్లి సత్యనారాయణ మూర్తి (రాయవరం, ఎం.ఎల్.సి) డాక్టర్ తోలేటి కనకరాజు గార్లు తలారు 1116 లు తమ చందా ప్రకటించారు. (స్వ.వి.)

నెల్లూరు జిల్లాలో క్లిష్ట పరిస్థితి

బియ్యం ఎగుమతిని నిలపాలని విజ్ఞప్తి

నెల్లూరు, అక్టో. 26: నెల్లూరు జిల్లాలో ఆహార పరిస్థితి చాలా కష్టంగా ఉన్నదని, నెల్లూరు పట్టణానికి 27 మంజూరు చేయగా 17 చౌకధర ధాన్యం దుకాణాలు మాత్రమే పని చేస్తున్నవనీ భారత కమ్యూనిస్టు పార్టీ తాలూకా ఆంధ్ర ప్రదేశ్ నవిత సభ్యుడు శ్రీ జి. ఎల్లమందారెడ్డి విన్న ఇక్కడ చెప్పారు.

దైనందిన అవసరాలకు తగిన ఆహార ధాన్యాల కోసం ప్రజలు చాలా సేపు ఈ చౌక దుకాణాల దగ్గర 'క్యూ' లో నిల్చోవలసి వస్తున్నదని జొన్నలు, రాగులు, సజ్జలు ధరలు విపరీతంగా పెరిగి పోవటం ప్రజలకు మరింత బాధాకరమైనదంటూ నెల్లూరు జిల్లా నుండి బియ్యం ఎగుమతులను వెంటనే ఆపుదల చేయించి ప్రస్తుత క్లిష్ట పరిస్థితి నధిగమించేందుకు వీలుగా మెట్ట తాలూకాల ప్రజలకు కరువు పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

గుడివాడ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, అక్టోబరు 23: నూతనంగా స్థాపించబడిన గుడివాడ కో—ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షుడుగాను, శ్రీ బోయిన కుటుంబరావు ఉపాధ్యక్షుడుగాను, శ్రీయుతులు చబసాని అంబయ్య, తుమ్మలపల్లి వెంకట సుబ్బయ్య, ఎం. రామారావు, అస్వర్‌జేగ్ ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రిగార్లు డైరెక్టర్లుగాను నియమితులైనారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd by S. Rrdha krishna at The Andhra Patrika Press, 6&7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras. 29766, 29767&21747:Hyderabad:42703

పొద్దుటూరులో శ్రీమాన్ పుట్టపర్తికి సన్మానం

ప్రొద్దుటూరు, అక్టోబరు 24: శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యుల వారు చేసిన భాషా సేవను పురస్కరించుకొని పట్టణ ప్రజలు వారికి రు. 616 లు బహూకరించి సన్మానించారు.

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల 51 వ జన్మ దినోత్సవ సందర్భంగా స్థానిక శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గత ఆదివారం జరిగిన ఈ సన్మాన సభకు శ్రీ కొప్పరపు సుబ్బారావు అధ్యక్షత వహించారు. సిండికేటు బ్యాంకు మేనేజరు శ్రీ శర్మగారు మాట్లాడుతూ సన్మాన సభకు తొడ్పడినవారి నభినందించారు. "మనము సత్కరించి, గౌరవించునది కవి హృదయమునందున్న సరస్వతినిగాని కేవలము కవినికాదు. ఏ. ఎం. ఏ. లేక రీసర్చి విద్యార్థులకో బోధించ స్తోమత కలిగి ఆచార్య పీఠమునం దుండదగిన శ్రీమాన్ పుట్టపర్తి వారు చిన్నపాటశాలలో పని చేయువలసి రావడం చాలా విచారకరము. ఆయన ప్రాచీన కళకు వారసుడు. ఇప్పటికీ నిత్య విద్యార్థి" అంటూ శ్రీయుతులు టి. శేషురామయ్య, బి. సుబ్బారెడ్డి, ఎ. సుబ్రహ్మణ్యం, డా. ఎం. వి. ఎస్. శర్మ, గజ్జల మల్లారెడ్డి, శ్రీమతి గంటి క్రిష్ణవేణమ్మ తదితరులు ప్రసంగించారు.

ఆచార్యులవారు తమకు జరిపిన సన్మానానికి సమాధానమిస్తూ, సాహిత్యకారుడు రాజకీయాలకు లొంగిపోతే తన వ్యక్తిత్వాన్నే కోల్పోగల డన్నారు. తాము రచించుచున్న 'జనహిత రామాయణము'లోని ఒక ఘట్టమును కావ్య గానం చేశారు.

శ్రీ వి. పద్మనాభాచార్యుల ప్రార్థనతో ప్రారంభమైన సభ శ్రీ ఎస్. రాజన్న వందన సమర్పణతో ముగిసింది. శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, సి. నారాయణరెడ్డి, జాషువా ప్రభృతులు పంపిన శుభ సందేశములను శ్రీ రాజన్న చదివి వినిపించారు. (స్వ. వి.)

త్రిపురాంతకంలో జంతుబలికి స్వస్తి

మార్కాపురం, అక్టో. 26: ఇక్కడికి 26 మైళ్లలోని త్రిపురాంతక క్షేత్రంలో త్రిపుర సుందరీదేవి ప్రత్యర్థం ఏటా విజయ దశమి నాడు జరిగే జంతు బలికి ఈ ఏడాది స్వస్తి చెప్పడమైనది.

విజయదశమి నాడు అమ్మవారి ప్రత్యర్థం వందలాది పశువుల బలివ్వటం అనాదిగా వస్తున్న ఆచారం. ఎన్ని పశువులను వధించినా అమ్మవారి ముందున్న 'బలికుండ' రక్తంతో నిండదని ప్రతీతి.

ఏటా నూదిరే ఈ సందివత్సరం కూడా 300 దున్నపోతులు, 50 పొట్టేళ్లను అమ్మవారికి బలిచ్చే నిమిత్తము తీసుకరావడం జరిగింది. కాని మొదటి బలి ఎవరు ఇవ్వాలన్న విషయంలో వాదోపవాదాలు జరిగి, జంతు బలి కన్నా ముందువరబలే జరుగుతుందేమోనన్న పరిస్థితి ఏర్పడింది. అప్పుడు సాయుధ పోలీసు దళంతో ఉన్న స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ పి. గోవిందస్వామి సమయస్ఫూర్తితో చాక చక్యంగా వ్యవహరించి ఉద్రిక్తత పరిణామాలను వివరించారు. ఆ మీదట జన సమూహం జంతు బలి మాని టెంకాయలతో మామూలు పూజాద్రవ్యములతో అమ్మవారిని అర్చించి వెళ్లి పోయారు.

ఇది ఈ మహా క్షేత్రంలో జరిగిన ఒక చరిత్రాత్మక సంఘటననే చెప్పాలి. (స్వ.వి.)

అంబాజీపేట మహిళామండలి

అంబాజీపేట, అక్టోబరు 22: గత సోమవారం స్థానిక మహిళలు సమావేశమై మహిళా మండలిని స్థాపించుకున్నారు. సమితి సభ్యులతో కుట్టుపని శిక్షణ కేంద్రమును ఏర్పాటు చేసుకునేందుకు, టాన్ మందిరమును నిర్వహించుటకు తీర్మానించారు. ఈ క్రిందివారిని కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీమతి విట్టాల జయలక్ష్మి (అధ్యక్షురాలు), శ్రీమతి అప్పన శీషారత్నం (ఉపాధ్యక్షురాలు), కుమారి గోవింద వజ్జల సర్వకుమారి (కార్యదర్శి), కుమారి కనివరపు పార్వతి (కోశాధికారి), శ్రీమతులు కాజం భాగ్యవతి, కొడపర్తి కామేశ్వరి, శిగిరెడ్డి నాగరత్నం, కుమారి ముప్పిడి వెంకటరత్నం, కుమారి శిష్ట్లా శీతాదేవి (సభ్యురాండ్రు) (స్వ. వి.)

రాకెట్లప్రయోగానికి టిబెట్‌లో స్థావరాలు

చైనాయోచన: కోమింటాంగ్ చారులవెల్లడి

తైపే, అక్టోబరు 26: రాకెట్‌లను, ఇతర క్షిపణులను ప్రయోగించేందుకు అనువుగా టిబెట్‌లో స్థావరాలను నిర్మించుకునే ప్రయత్నంలో కమ్యూనిస్టు చైనా నిమగ్నమై వున్నట్లు కోమింటాంగ్ గూఢచారుల వార్తలవల్ల తెలుస్తున్నది.

టిబెట్టు సీతభూమిని పూర్తిగా రాకెట్ స్థావరంగా మార్చడానికి చైనా ఒక పథకాన్ని వేసుకొని పనిచేస్తున్నట్లు ఈ వార్తలు తెల్పుతున్నాయి.

ఇటీవల టిబెట్‌కు చైనానుంచి కనీసం ఆరు సాంకేతిక బృందాలు చేరుకున్నట్లు, ఒక్కొక్క బృందంలో 30 మంది చొప్పున సాంకేతికులున్నట్లు, వీరు లాసాకువచ్చి అక్కడినుంచి ట్సింఘాయ్, టిబెట్లు సరిహద్దులను ఆనుకునివున్న కింగ్సుల్, ఇయంఘ్లా పర్వతాల మధ్యనున్న ఉన్నత దేశానికి తరలి వెళ్లినట్లు తమకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నదని వీరు చెబుతున్నారు.

చైనా పంపిన ఈ సాంకేతికులలో మిలటరీ ఇంజనీర్లు, వాతావరణ శాస్త్రజ్ఞులు, భూగర్భశాస్త్రజ్ఞులు, వృక్ష శాస్త్రజ్ఞులు వున్నారు.

ఘాల్పూరు ఉపఎన్నిక

అభ్యర్థిపత్రాల ఆమోదం

అలహాబాదు, అక్టోబర్ 26: ఘాల్పూరు నియోజకవర్గంనుంచి పార్లమెంటుకు జరుగనున్న ఉపఎన్నికకు పోటీచేసే నిమిత్తం విజయలక్ష్మి మరో ఎనిమిదిమంది దాఖలుచేసిన అభ్యర్థిపత్రాలను రిటర్నింగ్ ఆఫీసరు ఆమోదించారు.

జలంధర్‌జిల్లా (పంజాబ్) లో ఒక గ్రామానికి చెందిన సర్దార్ రాజేంద్రసింగ్ దాఖలుచేసిన అభ్యర్థి పత్రాన్ని తిరస్కరించారు. తను ఓటరుగా ఉన్న నియోజకవర్గం ఓటర్ల జాబితా సర్టిఫైడ్‌కాపీ దాఖలు చేయలేదన్న కారణంతో ఈయన అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు.

ఈ ఉపఎన్నిక, జవహర్‌లాల్ నెహ్రూ దివంగతులైన కారణంగా జరుగుతున్న విషయం తెలిసినదే. అభ్యర్థిపత్రాల ఉపసంహరణకు ఆఖరుతేదీ అక్టోబరు 29 పోలింగ్ నవంబరు 22 న జరుగుతుంది.

మోడేకుర్రులో ఉన్నత ప్రాథమిక పాఠశాల

అంబాజీపేట, అక్టోబరు 22: పాలకొల్లువరం సమితికి చెందిన మోడేకుర్రు గ్రామంలో ఉన్నత ప్రాథమిక పాఠశాలలో 6 వ తరగతికి సమితి అధ్యక్షుడు శ్రీ బోళ్ల వెంకట సత్యనారాయణమూర్తి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ నండూరి గణేశ్వరరావు అధ్యక్షత వహించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పల్లపాటి కొండ్రాజు, శ్రీ అరెళ్ల సోమయాజులు, హెడ్ మాస్టర్ శ్రీ నడిమింటి లక్ష్మీనారాయణ గార్లు అహూతులకు స్వాగతం చెప్పారు. శ్రీ అరెళ్ల వెంకటకృష్ణ సోమయాజులు పరిచయ ప్రసంగం చేయగా, శ్రీ బోళ్ల వెంకట సత్యనారాయణమూర్తి ప్రారంభోపన్యాసము చేశారు. శ్రీయుతులు. వి. పరశురాం (బి.డి.వో.) యర్రాప్రగడ శ్రీరామమూర్తి, కొంపెల్ల విశ్వేశ్వరరావు, పప్పల నారాయణమూర్తి, వేదుల సూర్యనారాయణశాస్త్రిగార్లు కూడా ప్రసంగించారు. పంచాయతీ అధ్యక్షుడు వందన సమర్పణ చేశారు.

కొత్తపేట తాలూకాలో 12 ప్రాథమిక పాఠశాలలకు 6, 7 తరగతులను ప్రారంభించేందుకు అనుమతి లభించినది. (స్వ. వి.)

రాష్ట్రఖాదీ కార్యకర్తల మహాసభ

హైదరాబాద్, అక్టోబరు 27: శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవము తోపాటు నవంబరు 14 న హైదరాబాద్‌లో రాష్ట్రఖాదీ కార్యకర్తల మహాసభ జరుగుతుంది. మహాసభను ప్రారంభించడానికి గవర్నరు శ్రీ తానుపిళ్లే అంగీకరించారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

రాజధాని వార్తలు

పనిలో చేరటానికి పాదయాత్ర

అడ్వాన్సు ఇవ్వనందున అధ్యాపకుని అవస్థ

హైదరాబాద్, అక్టోబరు 26: అదిలాబాద్‌జిల్లా చిన్నూరులో ఉపాధ్యాయుడుగా నియమించబడిన శ్రీ వి. శేషయ్య (50) జీతము అడ్వాన్సు ఇవ్వనందుకు అసమ్మతిగా 110 మైళ్లు పాదయాత్ర చేయవలసి వచ్చింది. అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య పోషకుడు శ్రీ శేషయ్యను నిర్మల్ నుంచి చిన్నూరుపైన్నూర్‌కు బదిలీచేశారు. ఆయనజీతము అడ్వాన్సు టి. ఎ. అడిగారు. కాని అవి మంజూరుకానందున శ్రీ శేషయ్య రోజుకు 16 మైళ్లు చొప్పున నడచి వారము రోజులకు గమ్యస్థానము చేరుకున్నారు.

నాటకోత్సవాలు

హైదరాబాద్, అక్టోబరు 26: నాట్య సంఘం ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ నాటక వుత్సవాలు నవంబరు 1 నుండి రవీంద్ర భారతిలో జరుగుతుంది. నవంబరు 16 న మరాఠీ నాటకసంఘం మరాఠీనాటకము వేస్తారని, దానికి వచ్చేదబ్బును రాష్ట్రీ వరద సహాయనిధికి ఇవ్వనున్నట్లు నాట్యసంఘం కార్యదర్శి శ్రీ యం. ఆనందం చెప్పారు.

చేతివృత్తుల సప్తాహం

హైదరాబాద్, అక్టోబర్ 26: అఖిల భారత చేతివృత్తుల సప్తాహం నవంబరు 7 నుంచి 14 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుంది. ప్రభుత్వ విక్రయశాలలు అన్నింటిలో విక్రయాలపై 10% మురదా ఇస్తారు. ఈ సప్తాహ సమయంలో హైదరాబాద్‌లో కళాకారుల మహాసభ జరుగుతుంది.

దీపావళికి శలవు

హైదరాబాద్, అక్టోబరు 26: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నవంబరు 4 తోపాటు 3 వ తేదీకూడా శలవుదినముగా ప్రకటించారు.

ఆర్థిక సలహా, అకౌంటింగ్‌లపై గోష్ఠి

హైదరాబాద్, అక్టోబర్ 25: పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ అధ్వర్యాన ఆర్థికసలహాదార్లు, అకౌంటిగ్‌లపై అక్టోబరు 31 నుండి నవంబరు 2 వరకు గోష్ఠి జరుగుతుంది. 31 వ తేదీ సా. 4 గంటలకు విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్సు కళాశాలలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గోష్ఠిని ప్రారంభిస్తారు. భారత ప్రభుత్వ కాబినెట్ కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. ఖేరా, ఫైనాన్సుశాఖ్యులు గోష్ఠిలో పాల్గొంటారు.

యస్.సి.సి. ఉద్యోగులకు ప్రత్యేక తరగతులు

హైదరాబాద్, అక్టోబర్ 26: ఆంధ్రప్రదేశ్‌లోని యస్.సి.సి. ఉద్యోగులకు ప్రత్యేక తరగతులను యస్. సి. సి. డైరెక్టరు ఎయిర్ కమోడోర్, కె. చాంద్ ప్రారంభించారు. 35 మంది ఉద్యోగులు తరగతులకు హాజరవుతున్నారు. ఇల్లాంటి తరగతుల ప్రయోజనాన్ని ఎయిర్ కమోడోర్ వివరించారు.

రైల్వేల అభివృద్ధికి 6 కోట్ల 20 లక్షల డాలర్లు

భారత్‌కు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రాతబుణం: 50 ఏళ్లలో తీర్చుకునే వీలు

వాషింగ్టన్, అక్టోబరు 27: 1965 సెప్టెంబరు 30 వ తేదీలోపు అంతమయ్యే 15 మాసాలలో రైల్వేల అభివృద్ధి కార్యక్రమానికి అవసరమైన సాధన సంపత్తిని దిగుమతి చేసుకునే నిమిత్తం భారత రైల్వేలకు పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ బ్యాంకు తాలూకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నేడు భారతదేశానికి 6 కోట్ల 20 లక్షల డాలర్ల వరవతి లభింపజేసింది.

1963 మార్చి మాసంలో మంజూరు చేసిన 3 కోట్ల 75 లక్షల డాలర్లు సహా, అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ భారతరైల్వేలకు ఇంతవరకూ మొత్తం 12 కోట్ల 95 లక్షల డాలర్ల వరవతి సమకూర్చింది. దీనికి తోడు రైల్వేల పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రపంచబ్యాంకు గత 15 సంవత్సరాలలో మొత్తం 37 కోట్ల 80 లక్షల డాలర్లు విలువగల ఆరు ఋణాలు మంజూరుచేసింది. అనగా ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ, ఈ రెండూ కలిసి భారతరైల్వేలకు 50 కోట్ల డాలర్లకు పైగా ఋణాలు, వరవతి సమకూర్చాయన్నమాట. ఈ రెండు సంస్థలు ఇంతపెద్ద మొత్తాన్ని మరెక్కడా ఒకే ఒక సంస్థకు అప్పు ఇవ్వలేదు.

అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ ఇప్పుడు మంజూరుచేసిన వరవతిని 1964 జులై 1 వ తేదీనుంచి 1965 సెప్టెంబరు 30 వ తేదీలోగా ఉక్కు, రైలు ఇంజన్ల విడిభాగ, ఎలెక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్లు, రైలు పెట్టెలు, వాగన్లు, విద్యుత్‌రైలుమార్గాలు, నిర్మాణ కార్యక్రమానికి కావలసి సిగ్నలింగ్ పరికరాలు దిగుమతి చేసుకొనడానికి వినియోగించుకోవడం జరుగుతుంది. అంతర్జాతీయ సోదరుల ప్రతిపాదికపై వీటిని దిగుమతి చేసుకుంటున్నారు.

ప్రస్తుతం అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మంజూరుచేసిన 6 కోట్ల 20 లక్షల డాలర్ల వరవతిని భారతదేశం 50 సంవత్సరాల వ్యవధిలో తిరిగి చెల్లించుకోవచ్చు. 1974 సెప్టెంబరు 15 వ తేదీన అసలు చెల్లించటం ప్రారంభమవుతుంది. మొదట 10 వత్సరాల అసలులో ఒక శాతం చొప్పున చెల్లించబడుతుంది. ఆ తరువాత 30 ఏళ్లు 3 శాతం చొప్పున చెల్లిస్తారు. ఈ ఋణానికి వడ్డీ ఉండదుగాని, నిర్వహణ ఖర్చులకుగాను ¾% చొప్పున పుచ్చుకుంటారు.

ఈ వరవతి మొత్తాన్ని ప్రభుత్వం రైల్వేలకు పెట్టుబడి పెడుతుంది. రైల్వేలు దీని మీద సాలుసరి 5¾% డివిడెండు ప్రభుత్వానికి చెల్లిస్తాయి.

సొరంగం వాలుపడి 9 మంది మృతి

రాయ్‌పూర్, అక్టోబర్ 27: రైలు మార్గ నిర్మాణార్థం దంగర్‌పూర్‌దగ్గర జగదాల్‌పూర్ కొండకు సొరంగము తొలుస్తుండగా సొరంగము వాలుమీదపడిన ఫలితంగా 9 మంది కార్మికులు—5 మంది స్త్రీలు, నలుగురు పురుషులు చనిపోయారు.

ఈ దుర్ఘటన యీనెల 21 వ తేదీన సంభవించినదని నిన్న యిక్కడికందిన అధికార వార్తనుబట్టి తెలుస్తున్నది.

ఖార్టూమ్‌కు సెలాసీ ప్రయాణం వాయిదా

ఖార్టూమ్ (సూడాన్), అక్టోబరు 26: నేడు ఈ నగరానికి రానలసిన ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాస్సీ ఇక్కడ జరుగుతున్న ప్రదర్శనలమూలంగా తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ప్రదర్శనలలో ఎనిమిదిమంది మరణించారు. పెక్కుమందికి గాయాలు తగిలాయి.

[చక్రవర్తి సెలాసీ ఈయాత్రకు పూనుకొనటంలో ప్రధానోద్దేశ్యం ఖార్టూమ్‌లో తగాదాపడుతున్నవర్గాలమధ్య మధ్యవర్తిత్వం వహించటమేనని ఆడిస్ అబాబాలో అధికార వర్గాలవారు పేర్కొన్నారు.]

చక్రవర్తి మళ్లీ ఎప్పుడు ఖార్టూమ్‌కు బయలుదేరివెళ్లేది నిర్ణయంకాలేదు.

చెకస్లోవాకియాతో వ్యాపార ఒప్పందం

ప్రాగ్, అక్టోబరు 26: చెకస్లోవాకియా, భారత దేశం 1965 లో వరస్పరం తెప్పించుకునే వస్తువులకు సంబంధించిన ఒప్పందాలపై మొన్నటికిక్కడ ఉభయదేశాల విదేశీవ్యాపార ఉపమంత్రులు చేవ్రాళ్లు చేశారు.

5 ఏండ్ల కాలానికి చేసుకున్న ఒక ఒడంబడికకు లోబడి ఈ ఒప్పందాలు చేసుకోబడినవి. పీటీ ప్రకారం చెకోస్లోవాకియా ఇంజనీరింగు ప్రాడక్ట్సు ఎగుమతిచేసి, ముడి ఖనిజాలనూ, నూలెనూ దిగుమతి చేసుకొంటుంది.

శాస్త్రితో నేపాల్ ప్రధాని మంతనాలు

న్యూఢిల్లీ, అక్టో 26: నేపాల్‌మంత్రిమండలి అధ్యక్షుడు డా. తులసీగిరి (ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకొని ఆయనతో 45 నిమిషాలేపు మంతనాలు జరిపారు.

ఈ సందర్భంలో నీరు రవ్యాలోనూరుపులు, చైనాచే ఆక్రమింపబడిన పరీక్ష మొదలైన అంతర్జాతీయ సమస్యలను గూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది.



"రమ్ము స్వాగతమ్మిదె నీకు. మెల్లగా వీయవే గాలి పుష్టినిచ్చేమా భూములకు పచ్చగా నుంచవే గాలి."

నటరాజ సూపర్ ఫాస్ఫేటు మరియు **యస్ పి కె కలగలుపు ఎరువులు**

ఉపయోగించి మీ పొలాన్ని పచ్చగా ఉంచండి నటరాజ సూపర్ ఫాస్ఫేటు మీ భూమికి అతి త్వరగా సమంగా అవశ్యకమైన ఫాస్ఫేటు మూలవస్తువును సరఫరాచేసి అత్యధిక ఫలసాయాన్ని పొందిస్తుంది. యస్ పి కె కలగలుపు ఎరువులు రక రకాల భూములకు, పంటలకు, మొక్కలకు అనుగుణ్యంగా ప్రత్యేక పాళ్ళలో లభిస్తాయి.

తయారుచేయువారు: ప్రిమియర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్,
151, మౌంటు రోడ్డు, మద్రాసు-2
విక్రయశాలలు: కృష్ణ భవనము, కడలూరు యస్.టి.
ఫ్యాక్టరీ: కడలూరు ఎ.టి.



నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా ఉపశమనం కలిగిస్తుంది. తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, జలుబు, మామూలు అస్వస్థతలు మొదలైనవాటి నివారణకు ఎల్లప్పుడూ సారిడన్ వాడండి.

ఒకే ఒక **సారిడన్** 'రోష్'
నొప్పిని పోగొట్టును, నీరసాన్ని పోగొట్టును, నవోత్సాహమును కలిగించును

ఒకే ఒక సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 పైసలు
'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

JWT VT 1649.